కుష్ఠు & బొల్లి
సరళ సవామేహా, చర్మవ్యాధులకు గ్యారంటీ మా చికిత్స అత్యద్భుత కుష్ఠురోగ నివారిణి. ధనికులకు, పేదలకు, మధ్య తరగతి వారికి అదుబాటులో వుండేటట్లు తయారుచేయబడినవి.
రెడ్డి అండ్ కో,
(రిజిస్టర్డు) స్థాపితం: 1920.
బ్రాంచి ఆఫీసు:- 3560, కింగ్స్‌వే, సికింద్రాబాదు.
H. O. గోపాలపురం (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

సంపుటం 11 సంచిక 121 రిజిస్టర్ హెచ్. నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

25-5-58 హైదరాబాదు ఆదివారం సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 6 పేజీలు 10 నయాపైసలు

గొప్ప వేలం
అఫ్‌జల్‌గంజ్ వద్ద పాత ఐరన్‌మర్చంట్స్ సందులో బంకట్‌లాల్ బద్రుక బిల్డింగ్ ఎదుటగల ఒక రెండంతస్తుల బంగ్లా నెం. 15-6-44 ను 26-5-1958 ఉ॥ 10-0 గం॥ వేలం వేయబడును.
కమర్ & కంపెని
ఆక్షనర్స్, శంకర్ బాగ్.

100871

దేశం ఆర్థికంగా పరిపుష్టమయ్యేవరకు కష్టించి పనిచేయాలి

పుదుచ్చేరిలో ఆగస్టువరకు కమిషనర్ పాలన

ప్రభుత్వ కౌన్సిల్‌ను రద్దుచేస్తూ చీఫ్‌కమిషనర్ ప్రకటన

పుదుచ్చేరి, మే 24

పుదుచ్చేరి చీఫ్ కమిషనర్ శ్రీ ఎం.కె. కృపాలినీ పుదుచ్చేరి రాష్ట్ర కౌన్సిల్ (ప్రభుత్వం) ను రద్దుచేస్తూ నిన్న ప్రకటించారు. మే 6 న అందచేయబడిన ఆర్డరు కౌన్సిలర్ల (మంత్రుల) రాజీనామాలనూ ఆయన ఆమోదించారు.

ఆగస్టువరకూ పుదుచ్చేరిలో అసెంబ్లీ ఉండదు. ఆగస్టులో అసెంబ్లీ సమావేశమైనప్పుడు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ప్రయత్నాలుజరుగుతాయి. అప్పటివరకూ చీఫ్ కమిషనర్ పరిపాలనా బాధ్యత నిర్వహిస్తారు.

పుదుచ్చేరి అసెంబ్లీలోని మెజార్టీ కాంగ్రెసుపార్టీ-లోనికక్షులఫలితంగా-ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయజాలకపోవడంవల్ల ప్రతిపక్షాలకు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే బలం లేకపోవడంవల్ల పుదుచ్చేరి రాష్ట్రంలో చీఫ్‌కమిషనర్ పాలన తప్పనిసరి అయింది.

1947 ఆగస్టు 12 న పుదుచ్చేరి రాష్ట్రం భారతదేశంలోలీనమైనప్పుడు వెనుకటి ఫ్రెంచికమిషనర్ పరిపాలనా విధానాన్నే అనుసరిస్తూ ఏర్పాట్లు జరిగాయి. కౌన్సిల్ ఆర్డరిలో ఏర్పడుతుంది. అందులో ముగ్గురు అసెంబ్లీ నుండి ఎన్నుకోబడాలి.మరో ముగ్గుర్ని బయటివారిమండి చీఫ్ కమిషనర్ ఎన్నుకొంటారు. ఈ కౌన్సిల్ చీఫ్ కమిషనర్‌కు సలహా సంఘంగా వర్తిస్తుంది. కాని ఆర్డరిని అసెంబ్లీనుండి ఎన్నుకొనేపద్ధతిని ఫ్రెంచి గవర్నర్ ఎం. బారన్ అలవాటుచేశాడు. అదే పద్ధతి యిప్పటికీ సాగుతున్నది. భారత రాజ్యాంగంప్రకారం 1955 లో ప్రస్తుతం రద్దయిన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నుకోబడింది.

ఫ్రెంచి కౌన్సిల్ నాయకుడు గౌల్టు నిన్న అసెంబ్లీ సమావేశంలో రాజీనామా ప్రకటించినందునఅసెంబ్లీ సమావేశం వాయిదా వేయబడింది. ఆగస్టు సమావేశంలో కూడాప్రభుత్వ ఎన్నికకు అవకాశంలేకపోతే అసలు అసెంబ్లీయే రద్దుకాగలదని తెలుస్తున్నది.

రాజధానికి గవర్నర్‌రాక

హైదరాబాదు, మే 24

గవర్నర్ భీమసేన్ సచార్ వారి సతీమణి లలితా సచార్ మరియు ఎ. డి. సి. ఈ వేసవిలో వాల్తేర్‌లో మకాంచేసి రాజధాని నగరానికి తిరిగి వచ్చారు.

ముఖ్యమంత్రి ఎన్. సంజీవరెడ్డి హైదరాబాద్ జిల్లా కలక్టర్ గురుస్వామి వీరికి స్వాగతం చెప్పారు.

చేతివృత్తుల అభివృద్ధి

కేంద్ర ధనసహాయం

న్యూఢిల్లీ, మే 25

వివిధ రకాల చేతివృత్తులను అభివృద్ధి చేయడానికి ప్రస్తుతం వున్న 11 నమూనా కేంద్రాలను కొనసాగించడానికి, కొత్త కేంద్రాలను స్థాపించడానికి కొన్ని పథకాలను అఖిలభారత చేతివృత్తుల సంస్థ సిఫారసుపై భారత ప్రభుత్వం ఆమోదించింది. చేతితయారి వస్తువుల విషయంలో ప్రయోగాలు, పరిశోధనలు జరపడానికి మూడు పరిశోధన విభాగాలు నెలకొల్ప బడనున్నవి. ఈ పథకాలను అమలు జరపడానికి కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ 6.45 లక్షల రూ. లను మంజూరు చేసింది.

ఆంధ్ర ప్రదేశ్‌లోని కాళహస్తిలో గల కలంకారీ శిక్షణ కేంద్రం కొనసాగించబడుతుంది.

మూర్షిదాబాదు జిల్లాలో తీవ్ర కాటక పరిస్థితులు

బర్హంపురం, (ప. బెంగాల్) మే 24

మూర్షిదాబాద్ జిల్లా తూర్పు భాగాలలోని కాటకపరిస్థితుల తీవ్రత వలన ఆహారకొరత ప్రబలమవుతున్నది. బియ్యం కొనుక్కోడానికై ప్రజలు భూములని, పాత్రల్ని అమ్ముకుంటున్నారు.

అభేరీగుంగ్ అనుచోట అర్డద్ అను నాతడు ఆకలిబాధ వలన మతిచెడ్డ పరిస్థితులలో తన 10 సంవత్సరాల కుమారుడిని చంపడానికి సిద్ధపడిన సంఘటనను శ్రీ శశాంకశేఖర సన్యాల్ (ఎం. ఎల్. సి) ఒకప్రకటనలో వెల్లడించాయి. కాని చుట్టుప్రక్కలవారు ఆ ఘోరం జరుగకుండా కాపాడారు.

ఉన్న సాధనసంపత్తితోనే సరిపుచ్చుకోవాల్సినదిగా ఇంజనీర్లకు సలహా

రాష్ట్ర రహదార్ల ఇంజనీర్ల సంఘ మూడవ వార్షికోత్సవంలో శ్రీమంతులు ప్రసంగం

హైదరాబాద్, మే 24

కనీసం జాతి ఆర్థికంగా పరిపుష్టమయ్యే వరకన్నా శ్రమను కష్టాలను ఓర్చి దేశ ప్రయోజనాల దృష్ట్యా ఇంజనీర్లు తాము నిర్వహించు అభివృద్ధి పనులలో శ్రద్ధ తీసుకొనాలని కోరారు రాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రి ఎమ్ నరసింగరావుగారు.

ఆంధ్రప్రదేశ్ హైవే ఇంజనీర్లసంఘ మూడవ వార్షికసమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ నరసింగరావుగారు, ఇంజనీర్లు విదేశీ మారకం ఇబ్బందులవల్ల తగిన యంత్రసామగ్రి లభింప ఉక్కు సిమెంటు వస్తువులకొరతవల్ల ఇబ్బందులతో తమ పనుల నిర్వహిస్తున్న మాట నిజమేనని ఉన్న సాధనసంపత్తి నే బాగా ఉపయోగించుకొని పురోగమించుకొని ఉన్నదని సలహా ఇచ్చారు. కొరతలు ఉన్నాయి కదా అని కాలాయాపన చేయడం లేక నిస్సహాయతను ప్రకటించడం మంచిది కాదన్నారు.

అవసర సామగ్రి కొరత గూర్చి సభ అధ్యక్షుని ప్రసంగంలో ప్రస్తావన ఉండటాన్ని పేర్కొంటూ వీరు మన పూర్వపు కట్టడాలు ఈనాటికిసవిధంగా చెక్కుచెదరకుండా ఉన్నాయోచూడమన్నారు. ఉదాహరణకు చార్మినార్ నగరంలోని పురానపుల్ లు ఉన్నవి. ఇవి నాలుగువందల సంవత్సరాలక్రితం నిర్మింపబడినవే కాని నేటి కాపువారు ఆనాడు ఉక్కును సిమెంటును ఉపయోగించారా లేదు స్థానికంగా లభించిన వస్తుసామగ్రినే వాడారు. నేటి ఇంజనీర్లు తమవసతినాన్ని అనురువాన్ని మేళవించి తాము ఎదుర్కొన వలసిన సమస్యల పరిష్కరించుకోవాలిన అని సూచించారు.

ఆంధ్ర తెలంగాణా లీనీకరణవల్ల ఏర్పడిన సమస్యల ప్రస్తావిస్తూ ఆంధ్రలో రహదారులు ప్రత్యేక శాఖ ఆధ్వర్యంలో ఉండగా తెలంగాణాలో ఇవి పి. డబ్ల్యు. డి. లో విభాగమని ప్రభుత్వం వీనిని ఏకీకృతం చేయడానికి త్వరతో ఒక నిర్ణయం తీసుకొన గలదన్నారు రహదార్ల మంత్రి.

రాష్ట్ర హైవేస్ చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్రాని తమఅధ్యక్ష ప్రసంగంలో దేశమంతా ఏకీకృత రోడ్డు విధానాన్ని అనుసరించుటకు రైల్వేబోర్డు వలెనే కేంద్ర రోడ్డు బోర్డు ఏర్పడటం అవసరమన్నారు. నిర్మాణ కార్యక్రమాలలో ఉక్కు సిమెంటు కొరత బడ్జెటులో తగు డబ్బు కేటాయించక పోవడం మున్నగునవి అవరోధంగా ఉన్నాయని వివిధ బ్రిడ్జిల నిర్మాణాన్ని ప్రస్తావిస్తూ ఇవి పూర్తి అయిన తర్వాత రవాణా చార్జీలలో చాలా మిగులు సంభవం కాగలదని ప్రస్తుతం రైల్వేలపై పడు భారంగూడా తగ్గగలదన్నారు. రోడ్డుల సక్రమ నిర్వహణకు తగిన డబ్బును అలాటు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 14 వందల మైళ్ళ జాతీయ రహదారు లుండగా వీని నిర్వహణ వ్యయాన్ని కేంద్రం నాల్గవ వంతు తగ్గించినదని పూర్వం రు. 40 లక్షలు ఇస్తుండగా ఇప్పుడు రు. 10 లక్షలు చేసినదన్నారు. రోడ్లను మంచిగా ఉంచుటకు జిల్లాబోర్డుల నుండి ప్రభుత్వం క్రమంగా తీసుకొంటున్నదని రెండవ ప్రణాళికలో జిల్లా బోర్డులనుండి 1054 మైళ్ళరోడ్డు ప్రభుత్వం తీసుకొన గలదన్నారు.

జమ్షెడ్‌పూర్‌లో కుదురుకొంటున్న ప్రశాంతి

వీధులనుండి సైనికుల గస్తి తొలగింపు: పనిలోకి కార్మికులు వస్తున్న వైనం

జమ్షెడ్‌పూర్, మే 24

జమ్షెడ్‌పూర్‌లో గత 36 గంటల నుండి ఎట్టి సంఘటనలు జరుగలేదు. పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నాయి. శాంతిభద్రతలు పరిపోషింపబడుచుండటాన సాంకేతిక అవరోధాలు ఏమీ లేనిచో ఉత్పత్తి కార్యక్రమాన్ని ప్రారంభింప వచ్చును కంపెనీ. చోటా నాగపూర్ డివిజన్ కమిషనర్ కె. రామన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగాఉన్నదని అజాగ్రత్తగా ఉండవలసిన అవసరము లేదని ఇంకా రెండు మూడు రోజులు రాత్రి కర్ఫ్యూఉంచబడుతుంది కావున ప్రజల సహకారం అవసరమని అధికారులుగూడా అప్రమత్తులై వ్యవహరించాలని కోరారు. నిన్న పన్నెండుమంది గుండాలు అరెస్టు చేయబడినారు. కర్ఫ్యూను, 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించిన కారణంగా మరో 8 మంది పోలీస్ కస్టడీలోనికి తీసుకొనబడినారు. టిస్కోలో వివిధ షిఫ్టులకు వచ్చే పనివారల సంఖ్యగూడా పెరుగుచున్నది.

జమ్షెడ్‌పూర్‌లో ప్రశాంతత నెలకొన్నా ఇంకా పైన్నం ఉపసంహరింపబడలేదు అయితే సైనికులగస్తీ వీధులనుండి తొలగింపబడినది. పోలీసులు కర్మాగారాన్ని కాపాడుచున్నారు. సాచిబజారులో అగ్నిప్రమాదానికి కారణం ఇంకా తెలియరాలేదు. —

సంయుక్త మహారాష్ట్ర నిర్మాణం

అంగీకరించవలసినదిగా కేంద్రానికి అభ్యర్థన

పూనా, మే 24

ప్రజాసోషలిస్టుపార్టీజాతీయ కార్యవర్గం నేడు భారత ప్రభుత్వాన్ని బొంబాయితో కూడుకొన్న సంయుక్త మహారాష్ట్ర నిర్మాణాన్ని అంగీకరించ వలసినదిగా కోరినది.

ఈ తీర్మానం రేపటినుండి ఇక్కడ మూడు రోజులపాటు జరిగే ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభలో ప్రతిపాదించ బడగలదు.

అగ్ని ప్రమాదం

కొత్తగూడెం, మే 24

పాలొంచ అనే గ్రామంలో అగ్ని ప్రమాదంవల్ల పందొమ్మిది గుడిసెలు కాలిపోయినవి. వల్లు ఇతర ఆస్తినష్టం గూడా ఈ ప్రమాదంలో జరిగినది. దాని విలువ రు. 14 వేల వరకు ఉంటుంది.

ప్రభుత్వం బాధితులకు అవసర సహాయాన్ని చేయుటకు ఆదేశించినది.

గతయేడాది పొదుపు ఉద్యమం క్రింద 4న్నర కోట్లవరకు వసూళ్లు

ఇతోధికకృషికి ప్రాంతీయాధికారి శ్రీ రామచంద్రన్ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 24

ఆంధ్రప్రదేశ్‌లో గత యేడాది చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం అక్టోబరులో ప్రారంభింపబడి గత జనవరివరకు ఒక రూపం తాల్చకపోయినప్పటికీ 1957-58 లో 9.25 కోట్ల టార్జెట్‌కు 4.41 కోట్లు నికర పొదుపు వసూళ్ళున్నాయని జాతీయ పొదుపు ఉద్యమప్రాంతీయాధికారి శ్రీ సి. రామచంద్రన్ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ఈ యేడాదియీకృషి ఇంకాఎక్కువ శ్రద్ధతో కొనసాగింపబడుతున్నదని చిన్న పెట్టుబడిదార్లను కూడా ఉపేక్షచేయకుండా కనీస పెట్టుబడి నాల్గు అణాలనుండి కూడా వసూళ్ళు జరుగుతున్నాయనీ ఆయన తెలిపారు. ప్రణాళిక ప్రజా ప్రణాళిక కాబట్టి అది విజయవంతం కావాలంటే ప్రజా సహకారం అవసరమనీ ఇందుకై ప్రజల నిరంతర అవసరమనీ శ్రీ రామచంద్రన్ పేర్కొన్నారు.

పొదుపు ఉద్యమం గ్రామ ప్రాంతాలలో పాదుకొనలేదనీ గ్రామ వ్యవస్థలద్వారా ఉద్యమాన్ని గ్రామాలకు విస్తరింపజేయాలని తాము ప్రయత్నిస్తున్నామనీ ఆయన అన్నారు. ఈఉద్యమాన్ని విజయవంతం చేయడంలో అన్ని విధాలా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్లాయన చెప్పారు.

ఈ పొదుపు ఉద్యమానికి ఒక కమ్యూనిస్టు పార్టీ మినహా అన్ని రాజకీయ పక్షాలూ తమ సహాయం అందజేయడానికి వాగ్దానం చేశాయని శ్రీ రామచంద్రన్ చెల్లడించారు. తాము మాత్రం వ్యక్తిగతంగా కొందరు కమ్యూనిస్టు నాయకులను సహాయమడిగామనీ ముఖ్యంగా ఖమ్మంలో వారు కూడా సహకరిస్తామన్నారనీ ఆయన చెప్పారు.

పొదుపు ఉద్యమం ఒక పార్టీ ఉద్యమంగాని, రాజకీయోద్యమం కానికానందున అందరి సహాయ సహకారాలూ అవసరమనీ లేకుంటే ఆ ఉద్యమపు జాతీయ లక్షణం లోటు పడిపోతుందనీ అందుకనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జాతీయ పొదుపు ఉద్యమ విజయాన్ని ఆశిస్తూ జూన్‌లోనో జూలైలోనో అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేయనున్నారనీ శ్రీ సి. రామచంద్రన్ విస్తరించారు.

కాంగ్రెసువారు జిల్లాల్లో తాలూకాల్లో పొదుపు ఉద్యమానికై కార్యకర్తలను కూడాఏర్పాటుచేసి పూర్తిగా సహకరిస్తున్నారనీ అలాగే సోషలిస్టు పార్టీ కూడా ఉద్యమాన్ని వ్యాప్తి కావించడానికి కృషి చేస్తూ యీ మధ్యనే బోధన్‌లో 25 వేల రూపాయల్ని విరాళంగా సేకరించి ఇచ్చిందనీ శ్రీ రామచంద్రన్ అభినందించారు.

ప్రభుత్వోద్యోగులు తమ జీతాల్లో కొంతభాగం తప్పక పొదుపు చేయాలని ప్రభుత్వం కట్టడిచేసినందున ఇకపై యీఉద్యమం విజయవంతమయ్యే అధికావకాశాలున్నాయనీ ఆయన పేర్కొన్నారు. రు. 800 జీతంపైగా

[4 వ పేజీ చూడుడు]

అగ్ని ప్రమాదాల నివారణకు అరటికాడల ఉపయోగం

వాషింగ్టన్, మే 24.

అమెరికా అటవీశాఖ పరిశోధకులు అరటి(బనానా) కాడలతోచేసిన పరిశోధనల ఫలితంగాగృహాలకు అగ్నిప్రమాదాలు సంభవించకుండా నివారించగల ఒక నూతన రసాయన పదార్థం కనుగొనబడినట్లు తెలియవచ్చింది. వాటి కాడల్లో సహజంగా నిప్పును ఆర్పివేయగల పొటాసియం కార్బొనేట్‌తో కూడిన ఒక ఖనిజ పదార్థం ఉన్నట్లు ఈ సైంటిస్టులు కనుగొన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పరీక్షలు మూడిసన్ విస్కాన్సిన్ ఫారెస్టు సర్వీసు పరిశోధనాలయాలలో జరుగుతున్నవి. ఈ కొత్త అగ్ని నిర్వాపక పదార్థాన్ని వ్యాపార నిమిత్తం విరివిగా ఉత్పత్తి చేయటానికి ఈ పరీక్షలు ఉద్దేశించ బడినవి.

బస్సు తోలుతూ డ్రైవర్ మరణం

ప్రయాణీకులకు గండంతప్పినస్థితి

త్రివేంద్రమ్, మే 24

ప్రయాణీకులతో కిక్కిరిసి ఉన్న ప్రయివేట్ బస్సును తోలుతున్న డ్రైవర్ అకస్మాత్తుగా మరణించాడు. కొద్దిలో ప్రయాణీకులకు పెద్ద ప్రమాదము తప్పినది. డ్రైవర్ తన పరిస్థితి అదోలా ఉండటం గమనించి కండక్టరును పిలిచి మధ్య రోడ్డులో బస్సు ఆపాడు, ఊపిరిని వదలాడు.

80 మంది కార్మికుల అరెసు

అయిదుగురు పనివారలు తొలగింపబడిన సందర్భంగా

త్రిచూర్, మే 24

తొలగింపబడిన అయిదుగురు కార్మికుల తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరుతూ సీతారామ్ మిల్సు టెక్స్‌టైల్ లేబర్ కాంగ్రెస్ ప్రారంభించిన సత్యాగ్రహంలో 80 మంది అరెస్టు అయినారు.

అణ్వాయుధ పరీక్షల నిలుపుదలకు సంప్రదింపులు

అమెరికా పాల్గొనగలదని కృషేవ్‌కు ఐక్ లేఖ

వాషింగ్టన్, మే 24

అణు ఆయుధ పాటవ పరీక్షల నిరోధాన్ని అజమాయిషీ చేసే పద్ధతుల గూర్చి సోవియట్ యూనియన్‌తో సాంకేతిక పరమైన చర్చల జరుపుటకు అమెరికన్ నిపుణుల పంపి ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్ అంగీకరించారు.

సోవియట్ ప్రధానినికిటాకృషేవ్‌కు వ్రాసిన లేఖలో ఐసెన్ హోవర్ ఉభయదేశాల ప్రతినిధుల సమావేశం వచ్చే నెల జెనీవాలో జరుగాలని సూచించారు.

నేటి ఉదయమే యు సైన్ పెడ్ స్టేట్సు అధ్యక్షుని లేఖ సోవియటు ప్రభుత్వానికి అందచేయబడినది. ఇందు అణ్వాయుధ పరీక్షల నిలుపు చేయుటను అజమాయిషీ చేసేందుకు ఏయే పద్ధతులు అనుసరణీయమో చర్చించుటకు జరిగే సమావేశంలో రష్యాఅమెరికా ప్రతినిధులే కాక బ్రిటన్ ఫ్రాన్సు దేశాల ప్రతినిధులను గూడా పాల్గొనవిన్వాలని కోరారు. ఈ సంప్రదింపులు శాస్త్రీయ మరియు సాంకేతిక పరమైన నిర్ణయాలకు వచ్చేవిగా ఉండాలి కాని రాజకీయాలతో ఆస్కారం ఉండరాదని వివరించారు ప్రసిడెంటు ఐక్ తమ లేఖలో.

బొంబాయి బెంగ్లూరు సర్విస్ విమానం

హైదరాబాద్, మే 24

యాంత్రిక ఇబ్బందుల కారణంగా బొంబాయి బెంగ్లూర్ సర్విస్ విమానం బేగంపేట విమానాశ్రయంలో కొన్ని గంటలు ఆపబడినది. విమానంలోని లోపం తొలగించబడినతర్వాత అదితన ప్రయాణాన్ని కొనసాగించినది.

మైసూర్ మంత్రుల ప్రమాణ స్వీకారం

బెంగుళూర్, మే 24

జట్టిమంత్రి వర్గపు ఇద్దరు మంత్రులు ముగ్గురు ఉపమంత్రులకు మైసూరు గవర్నరు జయచామరాజ వడయార్ ప్రమాణ స్వీకారాన్ని చేయించారు.

సింగరేణి కాలరీలలో ఆధునిక స్నానాల గదులు

రు. 1 లక్ష ఖర్చుతో నిర్మాణం

కొత్తగూడెం, మే 24

బొగ్గుగనులనుండిబయటకురాగానే కార్మికులు స్నానాలు చేయడానికి వీలుగా సింగరేణి కాలరీలలోని నెం.5 ఇన్‌క్లయిన్ వద్ద రు. 1 లక్ష ఖర్చుతో చక్కని ఆధునిక స్నానాల గదులు నిర్మించబడినవి. జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. నాగ్గుండ్‌కర్ నిన్నవాటికి లాంఛనపాయంగా ప్రారంభోత్సవం చేశారు.

యుగధర్మాన్ని గ్రహించి భూదానం చేయండి

కలవారికి శ్రీ జె. వి. విజ్ఞప్తి

మాచెర్ల, మే 24

పల్నాడు గ్రామదాన కార్యకర్తల సమావేశాన్ని గత బుధవారంనాడు మాచెర్లలో ప్రారంభిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ జె.వి నరసింగరావు పంచ సమైక్యతను వైభవోన్నతిని సాధించడానికి అహింస తిరుగులేని విధానమన్నారు. భూదాన, గ్రామదానోద్యమ పితామహుడైన ఆచార్య వినోబా భావే మహోన్నతి అనంతరం భారతీయ ప్రగతిరథం వడ్గాబుపూని నడిపిస్తున్నారని శ్రీ జె.వి అన్నారు విదేశీ శృంఖలాలనుండి దేశానికి రాజకీయ స్వాతంత్ర్య ప్రదానం కావించడానికి మహోన్నతుడు అహింసా ఉద్యమం నడిపితే ఆ అహింస ద్వారానే భావే భూములులేనివారికి సమానంగా భూవసతి కల్పించేందుకు విప్లవం తెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దారిద్ర్యభారంతో కుంగిపోతున్న రైతునుండి అభివృద్ధి సాధించగల ఉన్నాహా

(4 వ పేజీ చూడుడు)

తెలంగాణా ప్రాంతంలో దోపిడులు, దొంగతనాలు

నిరోధానికి ఐ. జి. పి. కట్టుదిట్టాలు

హైదరాబాద్, మే 24

రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో దొంగతనాలను దోపిడులను నిరోధించుటకు పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ ఎ. కె. కె. నంబియార్ తగు కట్టుదిట్టాలను చేస్తున్నాడు.

ఇటీవల హైదరాబాదుజిల్లా కాందూరు తాలూకాలో ఒక నెలలోనే మూడు దోపిడీలు జరిగినవి ఒకదానిలో దొంగలు రైఫిళ్ళ ఉపయోగించి ముగ్గురు గ్రామస్తుల చంపడం, మరి కొందరిని గాయపరచడం జరిగినది.

తెలంగాణాలోని జిల్లా పోలీసు సూపరింటెండెంట్లందరికి తమ తమ ప్రాంతాలలో తనఖికి మొబైల్ యూనిట్లు ఉంచవలసినదిగా ఆదేశమివ్వబడినది. అనుమానాస్పదులయిన వారిని గూడా ఒకకంట కనిపెట్టుటకు తాకీదు ఇవ్వబడినది. గ్రామానికి ఎవరైనా అనుమానింప దగినవారు వచ్చిన లేక గ్రామంలో ఏదైనా సంఘటన జరిగినా వెంటనే పోలీసులకు తెలుపాలని కోరబడినది. —

వివేకవర్ధనీ విద్యాసంఘం స్వర్ణోత్సవ నిధికిమిత్తం మైసూరు ప్రభుత్వం 2 వేల రూపాయలు విరాళం అందజేసింది.

అఖిలభారత సర్వోదయ సభలు

ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్లేవారికి రైల్వే సౌకర్యాలు

హైదరాబాద్, మే 24

పండరిపురంలో మే 30, 31 జూన్ 1 వ తేదీలందు జరిగే 10 వ అఖిలభారత సర్వోదయమహాసభలోపాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ నుండి దాదాపు 800 మంది ప్రతినిధులు వెళ్ళగలరు. ఈ ప్రతినిధుల సౌకర్యార్థం రైల్వే అధికారులు మే 28, 29 తేదీలలో వెళ్ళు బండ్లకుఅదనపు బోగీల తగిలిస్తున్నారు.

మే 28 న సాంపల్లిలో ఉదయము 9-20 గంటలకు బయలుదేరే 334 అప్ ట్రయినుకు ఒక బోగి ఆదేరోజురాత్రి 9-15కు బయలుదేరే 330 అప్ ట్రయినుకు ఇంకొక బోగీ మే 29 న ఉదయం 9-20 కి బయలుదేరే 334అప్‌కు మరొకబోగీ రాత్రి 7-25 కు బయలుదేరే 332 అప్ ట్రయినుకు ఇంకొక బోగీ తగిలించబడగలదు.

వసంత కుసుమాకరమాత్రలు
వీనియందు మంచి ముత్యముల భస్మము, బంగారు భస్మము మొదలగు విలువగల భస్మములు చేరియున్నవి. మరియు అత్యద్భుతములగు అనుపానములు కూడ చేరియున్నవి. కావున ఇవి తెల్ల కుసుమ, ఎఱ్ఱ కుసుమ, గ్రహణివ్యాధులు, రక్తవిరేచనములు, మధుమేహము, అతిమూత్రము, శీఘ్రస్కలనము శుక్రనష్టము, వీర్యము పలచగ నుండుట కాళ్ళు లాగుట, నడుమునొప్పులు, సమస్తమగు మేహవ్యాధులు, సెగ, నోటిపూత, రక్తపిత్తము, నేత్రవ్యాధులు, కాళ్ళు చేతులు మంటలు, రక్తదోషములు, చర్మవ్యాధులు, సవాయి వ్యాధులుగాని సెగ వ్యాధులుగాని తీర్చించుటచే గలిగిన వ్యాధులుగాని క్షయ, శరీరము శుష్కించుట, పాండువు, కామెర్లు, బలహీనత, గుండెదడ, ఉరఃక్షతము, నిమ్మెర్లు, ఉన్మాదము, అపస్మారము, మూర్ఛ, జ్ఞాపకశక్తి సరిగ లేకపోవుట, నిద్ర సరిగపట్టకపోవుట, శిరస్సు పోటు, పార్శ్వపు నొప్పి మొదలగువ్యాధులు అత్యద్భుతముగా నశింపచేయును. అధికమగు బలమును కలిగించును. శుక్రదోషములను, గర్భాశయ దోషములను పోగొట్టును. సన్నంతానమును కలిగించును.
60 మాత్రలు రు. 15-0-0 లు
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి.

అన్నిరకముల
బట్టలు
మరియు
స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు
బి. బాలయ్య అండ్ సన్స్
గుర్రంగూడ, హైదరాబాదు. ఎ.పి.
ఫోన్: 2480

నూనె గింజలు

హైదరాబాదు, మే 24

1958 ఫిబ్రవరి నెలాఖరువరకు ఆంధ్రప్రదేశ్‌లో అవిసెపైరు 69514 యకరాలలోను, నువ్వు. ఆవపైరు 1480 యకరాల్లోనూ వేసినట్లు రెండవ అంచనానుబట్టి తెలుస్తున్నది. గత సంవత్సరం అవిసె విస్తీర్ణం 67555 యకరాలు నువ్వు. ఆవపైర్లు 1498 యకరాలు.

ఆంధ్ర ప్రాంతంలో కంటే తెలంగాణా ప్రాంతంలో యీ పంటలు ఎక్కువగా పండించబడుతున్నవి.

ఆంధ్ర ప్రాంతంలోనూ, హైదరాబాదు, ఆదిలాబాద్ జిల్లాలలోనూ యీ యేటి అవిసె పైరు విస్తీర్ణం తగ్గింది. తెలంగాణాలోని యితర జిల్లాలలో యీ యేటి విస్తీర్ణం పెరికంది నల్లగొండ, వరంగల్లు, ఖమ్మం, గిరింనగర్ జిల్లాలలో యీ పైరు చెప్పదగినంతగా లేదు. ఈ పంట ముఖ్యంగా నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో పండుతుంది.

ఆంధ్రప్రాంతంలోనూ, తెలంగాణాలో మహబూబ్‌నగర్, హైదరాబాదు తప్ప మిగిలిన జిల్లాలలోనూ. నువ్వు. ఆవ పైర్లవి స్తీర్ణం యీయేడు పెరిగింది. వరంగల్లు, ఖమ్మంజిల్లాలలో యీ పైర్లు చాలా తక్కువ.

అవిసెపంట అంచనా యీ యేడు 4278 టన్నులు. గత సంవత్సరపుపంట అంచనా 5178 టన్నులు.

నువ్వు, ఆవ పంటల అంచనా 56 టన్నులు. గత సంవత్సరపు అంచనా 67 టన్నులు.

ఉర్దూలో ఆజాద్ రచనలు

న్యూఢిల్లీ, మే 24

సాహిత్య అకాడమీ ఉర్దూ సలహా మండలి న్యూఢిల్లీలో ఇటీవల సమావేశమై ఉర్దూలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ రచించిన కృతులన్నిటినీ సేకరించి. ప్రచురించాలని అకాడమీ ప్రతిపాదనను కూలంకషంగా చర్చించి ఆమోదించింది.

ఈపనిని నిర్వహించే నిమిత్తం ప్రముఖ పండితులతోకూడిన ఒక కమిటీని నెలకొల్పాలని సలహా మండలి సిఫార్సుచేసింది. ఈ కమిటీలో యీ క్రిందివారు సభ్యులుగా ఉండాలని సూచించబడింది;

డా. జకీర్ హుస్సేన్ (అధ్యక్షుడు), శ్రీ అబ్దుల్ రజాక్ మలీహాబాద్ (హైదరాబాదు) డా. ఎస్. ఎ. లతీఫ్, డా. అలీద్ హుస్సేన్, ఢిల్లీ విశ్వవిద్యాలయం తాలూకు డా॥ కె. ఎ. ఫరూకీ, అలిఘర్ విశ్వవిద్యాలయం తాలూకు ప్రొ॥ ఆలేఅహ్మద్ సురూరీ, శ్రీ అజ్మల్ ఖాన్ (సమావేశకర్త, కార్యదర్శి).

ఖమ్మం సివిల్ సర్జన్ డాక్టర్ హేంచందర్ విల్ వ్రాయుచున్నారు.

నేను నాబంధువుల, స్నేహితులకండ్ల పరీక్షలకొరకు అనేక సారులు డాక్టర్ లుఖ్మాన్ గారితో కలియుటతటస్థించింది. వీరిపరీక్ష మరియు అద్దముల ఎన్నిక మా అందరికీ తృప్తిని కలిగించినది. వారు తమ వృత్తిలో నిపుణులు.

ప్రతిపని స్వంతంగా, ఉత్సాహముగా నిర్వహింతురు. (సం)

భోనగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. సుబ్బారాయుడు వ్రాయుచున్నారు: డాక్టర్ లుఖ్మాన్ గారునా యొక్కమరియు నాభార్య యొక్క కంటి పరీక్ష చేసిరి. మా అద్దాలు కంటిలోళ్ళను చేసి ఇచ్చిరి. ఈఅద్దములవల్ల మా కండ్లు హాయిగొల్పుచున్నవి. వీరు తమ భోనగిరి పర్యటనలో వందలమంది ప్రజలకు కంటిపరీక్ష చేసిరి. వీరిపరీక్షవల్ల అందరూ సంతృప్తి చెందిరని తెల్పి నాకునుసంతోషమైనది. వీరికంటిపరీక్ష అనుభవవంతమై అధునాతనముగా ఉండును. కంటి పరీక్షకొరకు వీరివద్దగల అధునాతన యంత్రసామగ్రి బట్టియే వారిఅభిరుచి తెల్లమగును అనేకులు వీరిసేవ పొంది లాభపడగలరని ఆశిస్తున్నాను.

(సం) సుబ్బారాయుడు.

రిస్టువాచ్

రు. 6/- మాత్రమే.

15. జూయల్స్ రిస్టువాచి. 5 సం॥ గ్యారంటీ యివ్వబడును. (క్రోమియం ప్లేటెడ్ కేసు) రు. 6/- లకు లభించును. పోస్టేజి రు. 1/2వ. పథకము మా హనీమూన్ సెంటు ప్రఖ్యాతికొరకు ప్రవేశపెట్టినది. ఇష్టపడనియెడల డబ్బు వాపసు



London trading Agency (G. P. H) Watch Suppliers Jullundur City

విళంబి సం॥ జ్యేష్ఠ శు॥ సప్తమి రా. 11-1 ఆశ్లేష వ. 2-61 రా. వ. 2-21 మొ॥ 9-59 వరకు రోహిణీకార్తె.

(శాలివాహన శకము: 4-8-1880)

1958 మే 25 ఆదివారము.

విళంబి సం॥ జ్యేష్ఠ శు॥ అష్టమి రా. 9-9 మఘ. వ. 1-52 రా. వ 9-25 మొ॥ 10-56 వరకు.

(శాలివాహన శకము : 5-8-1880)

1957 మే 26 సోమవారము.

క్రాంతికారులు చిన్నవారే

"క్రాంతి యెన్నడును గొప్పవారివల్ల కాదు. ప్రభు రామచంద్రుడు కోతుల చేత మహాత్కార్యములు సాధింపజేసెను. శ్రీ కృష్ణ భగవానుడును గొల్లపిల్లల చేత అట్లే చేసెను. ఏసు క్రీస్తు, గాంధీమహాత్ముల ప్రథమ శిష్యులలోకూడ చిన్న చిన్న వారే ఉండి యుండిరి."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 మే 25

ఆదివారము

ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజసంపద

ఈవారము ఆంధ్ర ప్రదేశ్ రాజధానీ నగరమైన హైద్రాబాదులో అఖిల భారత ఖనిజ సలహాసంఘ సమావేశము జరిగినది. ఈ సంఘమును 1953 సంవత్సరమున ఇండియా ప్రభుత్వము నియమించినది. ఖనిజాల ఉత్పత్తి మరియు వినియోగమును అభివృద్ధి చేయుటకును, ఖనిజాల ఎగుమతి దిగుమతులనుగూర్చి సలహాల నిచ్చుటకును యీ సంఘము నియమింప బడినది. భారత దేశములో ఖనిజ సంపదకు సంబంధించిన పరిశోధనలనుగూర్చి సలహాలను ప్రభుత్వమునకు యిచ్చుట గూడ యీ సంఘము యొక్క ముఖ్యోద్దేశము.

ఈనాడు మన దేశములో పారిశ్రామికాభివృద్ధి యెంతయో జరుగవలసియున్నది. దేశ సౌభాగ్యముకొరకు, నిరుద్యోగ నిర్మూలనకొరకు పారిశ్రామికాభివృద్ధి మిక్కిలి అవసరము. ఈ పారిశ్రామికాభివృద్ధికి కావలసిన ముఖ్య వస్తువులలో ఖనిజాలు ప్రధానమైనవి. విదేశమారకమును గూర్చి యెన్నియో ఇబ్బందులు పడుచున్న మనము ఖనిజాల దిగుమతులకు విదేశాలపైన ఆధారపడుట లాభప్రదము మరియు అభిలషణీయము కాజాలదు. మన దేశములో యే యే ప్రాంతాలలో యే ఖనిజాలు దొరకు అవకాశముకలదో చక్కగా పరిశీలించి వాని పూర్తి వినియోగము కొరకు గట్టి యేర్పాటులు చేసికొనవలసి యున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ప్రకృతి సంపదలో మొట్టమొదలు లెక్కింపదగినది. నదులు, ఉపనదులు, అరణ్యాలు, జలవిద్యుత్ మొదలైనవానితో ఆంధ్రప్రదేశ్ సంపన్నమై యున్నది. అయితే యీసంపదను పూర్తిగా వినియోగించుకొనవలసిన బాధ్యత మన మీద కలదు. ఆంధ్ర ప్రదేశ్‌లోని ఖనిజాలలో బొగ్గు మిక్కిలి ముఖ్యమైనది. క్రొత్తగూడెము బొగ్గుగనులు సకల భారతానికి బొగ్గు సరఫరా చేయుచున్నవి. మైకా విషయములోగూడ మన దేశము మిక్కిలి సంపన్నమై యున్నది. ఇతర ఖనిజాలు మన దేశములో దొరకగల అవకాశాలు కనుపించుచున్నవి. రాగి, గ్రాఫైటు మొదలైన ఖనిజాలు లభ్యమగుటకు మంచి అవకాశాలు కలవని తెలియుచున్నది ఈ ఖనిజ సలహా సంఘ సమావేశమును (ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు అనివార్య కారణాల వలన నగరములో లేనందున) ప్రారంభించిన రెవెన్యూ మంత్రి శ్రీ కళావేంకటరావుగారు మన దేశములోను మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోను లభ్యముకాగల ఖనిజసంపదను గూర్చి సవివరముగా వెల్లడిచేసియున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నవధాన్యములకేగాక నవరత్నములకుగూడ ఆటపట్టనియు, దేశధాన్యాగారమేకాక ఖనిజాగారముకూడ ఆంధ్ర ప్రదేశ్ కాగలదనియు శ్రీ వేంకటరావుగారు తెలిపిన మాటలు గమనించదగియున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలో లభ్యముకాగల ఖనిజాలను గూర్చి వారు ప్రస్తావించియున్నారు. వ్యవసాయమును మరియు ఖనిజ సంపదను అభివృద్ధిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ సర్వవిధాల ఆదర్శ రాష్ట్రమని శ్రీ వేంకటరావుగారు చెప్పిన మాటలు అక్షరాల సత్యమైనవి.

అయితే యీ ఖనిజసంపదను గూర్చి సమగ్ర పరిశీలన జరుగవలసి యున్నది. గోదావరినది ప్రాంతములో బొగ్గు దొరకగలదని విశ్వసించబడుచున్నది ఈ విషయమై తగిన పరిశోధనలు గావించవలెనని కేంద్ర ప్రభుత్వమును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము కోరినట్లు యీ సందర్భమున ప్రసంగించిన రెవెన్యూ మంత్రిగారు వెల్లడిచేసియున్నారు. ఈ పరిశోధన త్వరలో ప్రారంభము కాగలదని ఆశించుచున్నాము. దీనితో పాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని వివిధ ప్రాంతాలయందు లభ్యముకాగల ఖనిజసంపదను గూర్చి సమగ్ర పరిశీలనచేయించుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వము తగిన చర్యలను తీసికొనుట మిక్కిలి అవసరము.

జపానులో జనరల్ ఎన్నికలు సమాప్తి

అధికారంలో ఉన్న పక్షానికి విజయం

టోకియో, మే 23

జపాన్‌లో జరిగిన జనరల్ ఎన్నికలలో 28 స్థానాలు కన్సర్వేటివ్‌లకు 166 సోషలిస్టులకు 1 స్థానం చిల్లర పార్టీలకు కమ్యూనిస్టులకు 12 స్థానాలు స్వతంత్రులకు లభించాయి"

నేటితో జపాన్‌లో జరిగిన జనరల్ ఎన్నికలలో ఓట్లలెక్కింపు పూర్తిఅయినది. అధికారంలో ఉన్న సోషలిస్టు పార్టీకి పూర్వంకన్నా 8 స్థానాలు అధికంగా వచ్చాయి. ఈ ఎన్నికలలో జపాన్ ప్రధాని కిషి ఈ నెలాఖరులోగా తన నూతన మంత్రి మండలిని ఏర్పరచగలనని ప్రకటించాడు.

ఈ ఎన్నికలలో సోషలిస్టు కన్సర్వేటివ్ పక్షాలకంతా ఎన్నికయినారు.

పాండిచ్చేరిలో ప్రస్తుత ప్రభుత్వం రద్దు?

పాండిచ్చేరి, మే 24

ప్రస్తుత పాండిచ్చేరి ప్రభుత్వాన్ని రద్దుచేయాలని చీఫ్ కమిషనర్ నిర్ణయించుకొన్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది

నాల్గోతరగతి ఉద్యోగులకు సాయం చేయాలనే సంకల్పం

ప్రతాపగిర్జీకోఠీలో ప్రథమమహాసభ ప్రారంభిస్తూ మెహదీనవాజ్ జంగ్, భగవంతరావుల హామీ

హైదరాబాద్, మే 24

నాల్గోతరగతి ఉద్యోగుల అవసరాలను గురించి ప్రభుత్వానికి తెలుసుననీ ప్రభుత్వంకూడా ఏదైనాసాయం చేయాలన్న నిర్ణయంతోనే ఉందనీ యీవేళ ప్రతాపగిర్జీకోఠీలో నాల్గోతరగతి ఉద్యోగుల ప్రథమమహాసభను ప్రారంభిస్తూ సహకారశాఖ మంత్రి మెహదీ నవాజ్ జంగ్ అన్నారు.

ప్రజాస్వామ్య రాష్ట్రంలో తాము కూడా పౌరులు కావున ఇతర పౌరులతో పాటుగా తాముకూడా ఒకటేనని భావించవలసిందిగా ఆయననాల్గోతరగతి ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

నాల్గో తరగతి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు మహ్మద్ ముర్తుజా అధ్యక్షత వహించారు.

పెద్ద చిన్న తారతమ్యం లేకుండా అందరికీ ఒకే రకపు సాంఘికస్థాయి కల్పించబడిందనీ శక్తి సామర్థ్యాలూ విజ్ఞానమేకాక ఒకొక్కప్పుడు అదృష్టంవల్లకూడా ఒకొక్కరు ఉన్నత పదవులు బాధ్యతలలోకి వెళ్ళడం సంభవిస్తుందనీ చప్రాసీల పిల్లలు ఉన్నత పదవుల్లోకి వెళ్ళిన సంఘటనలున్నాయనీ మెహదీనవాజ్ జంగ్ పేర్కొన్నారు.

నాల్గో తరగతి ఉద్యోగులతోపాటు అందరం జీవనస్థాయిని పెంచుటే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ అన్నారు. మంత్రివర్గానికి కష్టనష్టాలన్నీ తెలుసు, ఏదోకొంత సహాయంజరుగుతుంది. అనధికారులుకూడా సభ్యులుగాఉన్న పేకమిటీని ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వపు కష్టనష్టాల్ని ఉద్యోగులు కూడా గ్రహించాలి దేశంలో ఎంతో నిరుద్యోగ సమస్య ప్రబలిఉంది. దాన్ని పరిష్కరించడానికే ప్రణాళికలో కొన్ని ప్రాజెక్టులు అవి ఉపయుక్తమౌతాయి. అమెరికాలో కూడా లక్షలమంది నిరుద్యోగులున్నారు. ఈ సమస్యా పరిష్కారానికి అందరూ ప్రభుత్వ కృషిని సహాయ సానుభూతులతో అవగాహన చేసుకోవాలి అని మెహదీ నవాజ్ జంగ్ కోరారు.

ఇక ప్రమోషన్ల విషయమా, అది పూర్తిగా బాధ్యతా నిర్వహణకు తగిన సామర్థ్యంమీద ఆధారపడి ఉంటుంది. కాని ప్రతివారూ ప్రధానమంత్రులు కాలేరు, గెజిటెడ్ ఉద్యోగులూ కాజాలరు. జాతి పునర్నిర్మాణంలో యీ ఉద్యోగ స్థాయిలన్నీ కృషివిభజనకు చెందిన విభాగాలు మాత్రమే అని ఆయన ఉద్బోధించారు.

ప్రాంతీయాలలో చనలులేకుండా రాష్ట్రమంతటికీ ఒకే యూనియన్‌ను ఏర్పరచుకొన్నందుకు ఆయన అభినందిస్తూ రాజకీయ ప్రభావాలకు లోనుకావద్దని వారికి విజ్ఞప్తి చేశారు.

నాల్గోతరగతిఉద్యోగులు సహకార సంఘాలు ఏర్పాటు చేసుకొని సహాయకాకృషి జరుపుకోవలసిందిగా సూచిస్తూ మంత్రి ఇందుకు తన పూర్తి సహకారం ఉండగలదన్నారు.

సహకార సంఘాలకు వచ్చేలాభాల నుండి నిధుల్ని కొంత కేటాయించి సంఘసేవా కార్యక్రమాన్నికూడా చేపట్టాల్సిందిగా ఆయన సూచించారు. నాల్గో తరగతి ఉద్యోగుల పిల్లలకు నిర్బంధ విద్య ఉండాలని ఆయన అన్నారు.

గవర్నర్ శ్రీ నఠార్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందా, కేంద్ర వర్క్స్ మంత్రి శ్రీ కె.సి రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌లనుండి శుభాకాంక్షలు చేరాయి.

చిన్నరకం పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు పతాక వందనం జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ భగవంతరావు ప్రజాస్వామిక యంత్రాంగంలో అందరూ సమానులేనని అందరికీ సమానావకాశాలున్నాయనీ ఆ ఉద్దేశంతోనే చిన్న ఉద్యోగుల్ని చప్రాసీలనకుండా ప్రభుత్వం నాల్గోతరగతి ఉద్యోగులని వర్గీకరించిందనీ నాల్గోతరగతి ఉద్యోగుల కష్ట నష్టాలను ఆకళింపు చేసుకున్న యీ ప్రభుత్వం వారి నివాస సౌకర్యాలకు విద్యా వైద్య సౌకర్యాలకు చేయగల కృషిచేస్తుందనీ ఉద్యోగులు మాత్రం నిజాయితీతో వ్యవహరించాలనీ అన్నారు.

మహాసభ కన్వీనర్ మిరాజీ సూఫీ స్వాగతోపన్యాసమిచ్చారు.

(ఎ.ఎన్ ఎస్)

శ్రీ ఎం. గణపతి

బొంబాయి, మే 24

పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎం. గణపతి నేడు తన పదవిని మునుపటి ఉత్తర రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎం.కె. కౌర్‌కు అప్పజెప్పి దూర్గాపూర్ స్టీల్ ప్లాంట్ రెసిడెంట్ డైరెక్టరుగా పదవి స్వీకరించడానికి వెళ్ళారు.

సాంఘిక సంక్షేమ పరిశీలకబృందం

కలకత్తా, మే 24

సాంఘిక సంక్షేమ పరిశీలక బృందం రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు, సంక్షేమ సంస్థలకు ప్రశ్నావళులను జారీచేసి, సాంఘిక సంక్షేమ పథకాల నిర్వహణను గురించి వారి అభిప్రాయాలను తెలుసుకోడానికి నిశ్చయించింది.

శ్రీమతి రేణుకారాయ్ అధ్యక్షత క్రింద రెండు రోజులుగా జరుగుతున్న యీ బృందం సమావేశం నేటితో సమాప్తమైంది. సాంఘిక సంక్షేమ రంగంలోని నిపుణులతో సంప్రతించి, వారి అనుభవాన్ని వినియోగించుకోవాలనికూడా పరిశీలక బృందం నిశ్చయించింది.

ఈ బృందం వచ్చే రెండు నెలల్లో బీహారు, మధ్యప్రదేశ్, హిమాచల ప్రదేశ్‌లలో పర్యటించి, అక్కడ అమలుజరుగుతున్న వివిధ పథకాలను పరిశీలిస్తుంది. రేపు బృందం కలకత్తా పరిసరాలలో ఉన్న సంక్షేమ సంస్థలను సందర్శిస్తుంది. శుక్రవారంనాడు మాల్దాను సందర్శిస్తుంది.

శ్రీమతి రేణుకారాయ్ కాక యీ క్రిందివారు సమావేశానికి హాజరైనారు:-

శ్రీ ఎమ్.ఎస్.గోరే, శ్రీ హెచ్. సి హెడా, ఎం. పి శ్రీ ఖూల్ సింగ్, శ్రీ ఆర్.ఎల్. జాంగ్టీ, ఎం.పి.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, మే 24

విద్యా శాఖామాత్యులు శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు గారు మే 25 వ తేదీ సా. 4-40 గంటలకు రైలుదేరి తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలు పర్యటించటానికి వెళ్ళారు. తిరిగి వారు 30 వ తేదీ ఉ. 6-24 గంటలకు హైదరాబాదుచేర్తారు.

24 వ తేదీ సా 4-40 గంటలకు రైలులో రైలుదేరి వాల్తేరు, విశాఖపట్టణం, కారువ, విజయనగరం, మెంటాడప్రాంతాలు పర్యటించటానికి వెళ్లారు. తిరిగి వారు 28 వ తేదీ సా. 8 గంటలకు హైదరాబాదు వస్తారు.

స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మే 25 వ తేదీన బయలుదేరి నిజామాబాద్ జిల్లా దోమకొండ వెడుతారు. ఆయన అదేరోజు రాత్రి నగరానికి తిరిగి వస్తారు.

రెండవ నౌకా నిర్మాణ కేంద్రం

బ్రిటిషునిపుణుల బృందంనివేదిక

న్యూఢిల్లీ, మే 24

కొచ్చిన్ కాండ్లా, ట్రాంబే, గినోఖలి, మాజగాన్‌లలోని స్థలాలు రెండవ నౌకా నిర్మాణ కేంద్రానికి చాల అనుకూలంగా వున్నాయని బ్రిటిషు నౌకానిర్మాణ కేంద్రం నిపుణులబృందంవారు తమ నివేదికలో వెల్లడించారు.

కొలంబో పథకం క్రింద గత సంవత్సరం భారత దేశాన్ని దర్శించిన ఈ బృందం మొత్తం 20 స్థలాలను పరిశీలించింది. కొత్త నౌకా నిర్మాణ కేంద్రాన్ని నిర్మించే విషయంలో భారత ప్రభుత్వానికి సలహా యివ్వడం, పెట్టుబడుల అంచనాలు తయారుచేయడం, నిర్మాణానికి సంబంధించిన అన్ని విషయాలతో కూడిన నివేదికను తయారు చేయడం ఈ బృందం యొక్క ప్రధాన కర్తవ్యం.

కలకత్తాకు సమీపంలోని డైమండు హార్బరు, గినోఖలి, ఒరిస్సాలోని పరాదీప్, మద్రాసు రాష్ట్రంలోని ట్యుటికోరన్ (2 స్థలాలు), కేరళలోని కొచ్చిన్ (4 స్థలాలు), మెంగుళూరులో (2 స్థలాలు), భట్కల్ (రెండు స్థలాలు), మైసూరులోని కార్వార్, (2 స్థలాలు), బొంబాయిలోని ట్రాంబే, మజగాన్ కాండ్లాలను ఈ బృందం పరిశీలించింది.

కొచ్చిన్, మజగాన్, కాండ్లా, ట్రాంబే, గినోఖలీలలోని స్థలాలు నౌకా నిర్మాణ కేంద్రానికి వీలుగా వున్నవనీ, నిర్మాణవ్యయం కొచ్చిన్‌లో 19.16 కోట్లు; కాండ్లాలో 20.81 కోట్లు, ట్రాంబేలో 17.88 కోట్లు, గినోఖలీలో 20.88 కోట్ల రూపాయలు కాగలవనీ, యిందు కవసరమైన పరికరాలు విదేశాలలో ఖరీదు చేయడానికి 2,75,766,000 రూపాయలు కాగలవనీ ఈ నివేదికలో పేర్కొన బడింది.

స్థానిక పరిపాలన, కార్మిక శాఖామాత్యులు శ్రీ డి. సంజీవయ్య మే 25వ తేదీ ఉదయం దోమకొండకు బయలుదేరి వెళ్ళుతారు. ఆ రోజు రాత్రికి తిరిగి వారు హైదరాబాద్ చేరుతారు.

ఒరిస్సా ప్రతిష్టంభన ముగింపు:

శ్రీ మెహతాబ్ రాజీనామా ఉపసంహరణ

రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టించరాదన్న శ్రీ ఢేబర్ సలహా ననుసరించి

భువనేశ్వర్, మే 24

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ఢేబర్ సలహాపై ఒరిస్సా ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణమెహతాబ్ గవర్నర్‌కు మే 9 న అందజేసిఉన్న తనమంత్రివర్గ రాజీనామాను నేడు ఉపసంహరించుకున్నారు.

పదిహేనురోజుల ఒరిస్సా రాజకీయ ప్రతిష్టంభన యింతటితో ముగిసినట్లే.

ఒరిస్సా గవర్నర్ శ్రీ వై.ఎన్. సుక్తాంకర్ గతరాత్రి ముఖ్యమంత్రి మెహతాబ్‌కు ఒకలేఖ పంపారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ సింగ్‌దేవ్‌కు ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పరచే హక్కుఉన్నట్లు గవర్నర్ అంగీకరించక ఆతరువాత రాజీనామాను ఉపసంహరించు కోవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడయిన శ్రీ మెహతాబుకు లేఖవ్రాశారు. ఆలేఖాంశాలను గురించి శ్రీ మెహతాబ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ఢేబర్‌తో టెలిఫోన్‌మీదమాట్లాడారు. శ్రీ మెహతాబ్ రాజీనామాను ఉపసంహరించుకోకపోతే ఒరిస్సాలో రాష్ట్రపతిపాలన తప్పదు. కాని కాంగ్రెసు రాష్ట్రపతి పాలనకు కారణభూతం కావడానికి యిష్టపడదు కావున రాజీనామాను ఉపసంహరించుకో వలసిందిగా శ్రీ ఢేబర్ శ్రీ మెహతాబ్‌కు సలహా యిచ్చారు.

ఆ సలహాననుసరించి యీవేళ శ్రీ మెహతాబ్ గవర్నర్‌కురాజీనామాను ఉపసంహరించుకుంటూ లేఖపంపారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నేడు యు-పి-ఐ-విలేఖరితో మాట్లాడుతూ యిలా చెప్పారు:

ఒరిస్సా అసెంబ్లీలో కాంగ్రెసుకు మెజారిటీ ఉందా లేదా అనే అనుమానంతోలంగించివేసి వాతావరణాన్ని స్పష్టంగా తేల్చేనిమిత్తం కేంద్రపార్లమెంటరీ కాంగ్రెసు బోర్డు ఆదేశానుసారం నామంత్రివర్గం రాజీనామాను అందజేశాను. ఉప ఎన్నికలలో కాంగ్రెసు గెలుపువలన కాంగ్రెసుబలము పెరిగినప్పటికీ గత 15 దినాలుగా గవర్నర్ ప్రతిపక్ష నాయకుడు మంత్రివర్గాన్ని యేర్పాటు చేయడానికి తన బలాన్ని గురించి ఒప్పించలేకపోయారు గవర్నర్ రాష్ట్రపతి పాలనను అంగీకరించడం లేదు. కాంగ్రెసుబలమెంతో స్పష్టంచేయడానికే నా మంత్రివర్గం రాజీనామా ఉద్దేశింపబడింది కాలక్షేపం తేలిపోయినందున తిరిగి కాంగ్రెసు అధ్యక్షునిఆదేశంతో నామంత్రివర్గ రాజీనామాను ఉపసంహరించాను

గత వనమహోత్సవాలు

నాటినవి- బ్రతికినవి-వివరాలు

హైదరాబాద్, మే 24

ఈ సంవత్సరం జూలై మొదటి వారంలో రాష్ట్రమంతటా వనమహోత్సవములు జరుగుతవి. భారత దేశం మొత్తంమీద గడచిన సంవత్సరాలలో నాటిన మొక్కలు, అందులో బ్రతికినవాటి వివరాలు:-

సంవత్సరం.	నాటిన మొక్కల సంఖ్య (వేలలో)	తంలో బ్రతికినట్లు లెక్కించబడిన మొక్కల సంఖ్య (వేలలో)
1950	4,48,16	1,70,18
1951	8,48,12	1,76,98
1952	4,22,48	2,25,52
1953	2,88,52	95,56
1954	3,17,39	1,57,47
1955	3,97,41	2,10,67

నేటిరాత్రి నేటిరాత్రి

ఉల్లాసము, సంతోషకరములైన కుటుంబములగుంపులు ఎక్కువగాపొగడినవి ప్రతిసీటు ఊపిరిని పీల్చుకొనునిచ్చుటలేదు. ప్రతిపాట అలవుట్టించును.

కాశినాథ్ ప్రొడక్షన్స్ వారి

శ్రీ రామాంజనేయ యుద్ధం

తెలుగు

తా॥ శ్రీరంజని- సంధ్య- హేమలత - అమర్‌నాథ్ - రాజనాల- ముక్కామల- రఘురామయ్య- సూరిబాబు- మిక్కిలినేని- కాంతారావు- బేబి చంద్రకళ.

దర్శకత్వం:- ఆచార్య. సంగీతం:- జంధ్యాల.

సాగర్ & అలంకార్

హైదరాబాదు. సికింద్రాబాదు.

నేడు 8 ఆటలు: 8-0, 6-15, 9-30 గం॥

తదుపరి మార్పు : లక్ష్మి- వరంగల్.

Trupix మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

హైద్రాబాదు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత వైద్యము.

"నవరత్నకల్ప"

కనిపెట్టినవారు

హైద్రాబాదు నందు

27 వ తేదీన ఉ॥ 9-30 గం॥ నుండి 12-30 వరకు. & సా॥4-0గం॥ నుండి 7-30 వరకు.

షాజ్‌మహల్ హోటల్

కింగ్ కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్న కల్ప" వాడండి.

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వగైరా నవరత్నములతో తయారు చేయబడినది

దీర్ఘవ్యాధుల నిర్మూలనకు

మలబద్ధము, అతిమూత్ర వ్యాధి, మతిమరుపు, నెత్తురు చెడిపోవుట, అజీర్ణవ్యాధి, మొలలు, బోదకాళ్లు, ఉబ్బసము మొదలగు వ్యాధులకు

అమోఘమైన మందు

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము.

ఉచిత లిటరేచరుకు వ్రాయండి.

వివరములకొరకు సంప్రదించండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

విశ్వశాంతికి మహోత్కృష్ట సాధనాలు

శ్రీ ఎన్. పాపయ్య శాస్త్రి

మానవుడు యోగ్యతముడు శక్తిమంతుడు పరిపూర్ణావతంసుడునై యున్నాడు. యీ సంపూర్ణ బ్రహ్మాండమునందు మానవుని దివ్యశక్తియే విచారణీయమై. పరిశోధనాస్పదమై గుర్తించదగ్గయోగ్యమై వున్నది. యియ్యదియే బ్రహ్మాండమునకు అధిష్ఠాతయై జీవకోటిలోని అత్యున్నత పథమునకు చెందుటయేకాక, సృష్టియొక్క సంగ్రహ స్వరూపము. ఆవిశ్వకర్మ శిల్పించిన శిల్పాలన్నిటిలో ఆదర్శమైన శిల్పము మానవజన్మయేకదా! సనాతనులలో కొందరు మానవుడు దేవతలను పూజించువాడని అభిప్రాయ పడియున్నారు. కాని మా అభిప్రాయములో మానవులే దేవతలను సృష్టించువారుగా పొడగట్టుచున్నారు, ఆయనమందు దేవదూతలు విన్రమలై యుండవలసినదే!

ప్రకృతి పంచవింశతి వ్యక్తులెడూర్యములతో శిల్పించిన పరిపూర్ణ స్వరూపము మానవుడుగాక మరెవ్వడు? అందువలననే మానవజన్మ అన్నజన్మలకంటె, అనగా స్థావర, జంగమ, చరాచరముల (భూచర, ఖేచరముల)కన్న అత్యుత్తమ అగ్రతమ శ్రేష్ఠతమమయి యున్నదనుట నిత్యసంశయము.

ఏ విషయముగాని ఎట్టికార్యమునుగాని మానవుడు మనసుచేసి పరిశోధన గావించనిదిలేదు. యిట్టి జన్మయే కదా సద్గుణములకురాశి. పరస్పర విరుద్ధములను కూడలిమై యున్నది సంపూర్ణత వలనకదా మానవుడు నత్యుత్కృష్టనబడుచున్నాడు.

మానవుడేస్వేచ్ఛాజీవి కావున, ప్రపంచ పదార్థములకు అవశుడగుట వలననేకదా, ఎద్దానికి దాసుడు కాడు మానవునియందు భౌతికశక్తుల ఆధ్యాత్మిక శివములున్ను నిండినిబిడీకృతమై యున్నవి. మానవుని నీచునిగా అగౌరవనీయునిగావతునిగా, ఇంద్రియములకువశునిగా తలచువారుయింకా మానవులు కారు. కాని మానవత్వము చేకూర్చుకొను పథమునందు యాత్ర చేయుచున్నారనుట నిస్సంశయము. అవ్వారు శిఖరాగ్రమునకు చేరుకొనగల శక్తి బుద్ధికుశలత కలిగినవ్యక్తే కదా, మానవుని భౌతిక, ఆధ్యాత్మిక శివములు తెలుసుకొనగలరు అవ్వడు వారు ప్రేమస్వరూపులై మానవత్వ నిర్వచనమునకు అర్హులగుదురు. ఎవ్విధముగా ఉద్భిజ్జమునుండి వెలువడిన మొక్క వృక్ష లక్షణములన్నియు ండియ వృక్షమెట్లనబడదో, అవ్విధముగానే మానవ భౌతికరూపం కల్గినంతమాత్రమున తద్దేహులు మానవత్వ నిర్వచనమునకు అనర్హులగుటకు సందేహముందునా?

మానవుడెవడనగా అన్ని సద్గుణములుండికూడ, అవ్వానికి. అవశుడునై యుండును. అతడు స్వేచ్ఛావరుడునై, ఆనంద స్వరూపుడునై అవశుడుగానుండి అవశుడుగా, సంబంధ బాంధవుడుగానుండి స్వేచ్ఛ గలిగి తదితరులకు స్వేచ్ఛకల్గించువాడే నిజమయిన మానవుడు.

ఉపనిషత్తులు ఘోషించునదేమనగా, మొదట యథార్థత దాగియుండెను. ఆ సత్యమునే తేజస్సును ఆ విశ్వశిల్ప అంధకార పొరలను ఛేదించి ప్రకటితము కావించెను. అట్టి తేజస్సే, సత్పురుషుడు. అనత్పురుషుడేమానవుడు. "సత్పురుష" అనుపదము సంస్కృతముతో పూర్, అస్ అను శబ్దముల సమన్వయము. పూర్ (శరీరము) అస్ (ఉండుట) ఏదయితే శరీరములో నుండునో అయ్యదియేపురుషుడు. పురుషుడనగా మానవుడు. శాస్త్రములన్నియుక్త కంఠరముతో మానవ శరీర ప్రతిభను మహత్తును ఒప్పుకొనుచున్నవి.

మానవునకు తదితర సృష్టి, భూతలముతో సంబంధమేమియో విచారణార్హమైన సమస్య. మానవుడు పరిపూర్ణుడునై అన్నిరంగములందు పరాకాష్ఠనొందగలశక్తులీతనియందు లీనమై యున్నట్టు పైన వివరింపబడినది కదా! మానవుని జీవిత ధ్యేయము సుఖము తదితర సృష్టి భూతములన్నిట తత్ సుఖానుభవ వాహికలుగాక మరేమి? మానవునిలో ఐదు అవస్థలు పొడగట్టుచున్నవి. జాగ్రత్త, స్వప్న, సుషుప్తి, తురీయా తురీయాతీత్.

అతడు యీ యైదవస్థలకు లోనైయుండియు సాధారణముగా అధమోత్తమ, మధ్యదశలకు సంబంధితుడునై యున్నాడు. అధమావస్థ పరిధిలో నజంతుగుణధర్మములన్నియు దాగియున్నవి. ఉత్తమావస్థచే మానవునకు శ్రేష్ఠత చేకూరుచున్నది. మధ్యావస్థయే సమాలోచనమునకు చెందినది. ఈ ద్వంద్వగుణ సమ్మేళనమువలననే కదా మానవుడననబడుచున్నాడు. దీనినే పరమసంతుష్టైన కవీరు మనోజ్ఞముగా వర్ణించారు. "మానస్ సోయి జానియె జాహి వివేకవిచార్" వివేక విచారముగల వాడెవ్వడో అవ్వాడే నిజమయిన మనుష్యుడు.

(4 వ పేజీ చూడుడు)

చిన్నకథ:

'నిశీధి'

ఎన్. సుజ్ఞాని దేవి

బస్సును పుణుకలాడుచు కిటికీల గుండా చేతిని లోనికి పోనిచ్చి ఒక్కొక్కర్నే స్పృశిస్తూ అడుక్కుంటోంది మీర. ఆమె పాటకు శ్రుతి యివ్వడానికి హార్మోనియం లేదు, తబలా లేదు, ఫిడేలు లేదు. ఐతేనేం, ఆమె తన హృదయ వీణా తంత్రుల్ని మీటుతూ కంఠాన్ని కదలించి పాట ఆలాపిస్తుంది.

ఆ కలకంఠి కంఠ మాధుర్యం వీనుల్లో పడవేసుకున్న బస్సులో కూర్చున్న ప్రయాణీకుల తలకాయలన్నీ కొక్కుమ్మడిగా, స్ప్రింగ్ బొమ్మలు తిర్గినట్లు తిప్పి, మీర పాడుతున్న తియ్యని పాటలో ఆనందడోలిక జోకొట్టుతున్నట్టు అయింది. మీర పాట వినిన ఎంతటి పాషాణ హృదయుడైనా, ఆ పాట విలువను చెల్లించుకోక తప్పింది కాదనుకునేవారు. పాషాణ హృదయుల గతే అట్లుంటే, మిగతా వాళ్ళ లెక్కా. 5, 6 నిమిషాల్లోనే ఆమె పిడికిలి నిండా రకరకాల నాణాలు నిండిపోయాయి. ఒకటి, రెండు, మూడు అంటూ యిలా లెక్కించింది మీర. మొత్తం 22 మాత్రం లెక్కకొచ్చాయి. కాని, అవి పైనలో, అణాలో, పావలాలో ఆమె తెలుసుకోలేదు. ఒక్కసారి స్పర్శ మాత్రంగా కొన్నింటిని పోల్చుకున్నా, మొత్తంమీద అవి ఏ రకానికి చెందినవో నికరంగా చెప్పలేదు, జీవిత యాత్రిలో కండ్లులేకపోవడముగూడా ఎన్నో విధాల నష్టమనిపించిందామెకు మీర యిలా యోచిస్తుండగానే బస్సు పోసాగింది.

ఆ అంధురాలికి అంగరక్షకుడిలా చేతనున్న కర్రను సైగతో యిటు, అటు ఇరుప్రక్కల పొడుస్తూ పొడుస్తూ తన పోయే దారి యిదే నన్నట్టు పొలిమేరక చేసుకుంటూ ఓ మూల జేరాలయము నకేళ్ళి ఆ ఆలయపు తిన్నెపై కూర్చుంది. ఆమె, చెవులు నిక్కించి అటు, ఇటు ఎవరిదో పాద ధ్వని వినడానికి ప్రయత్నిస్తుంది. కాని, ఆతడింకా వస్తున్న జాడ వినిపించలేదు. మీర తన డబ్బులన్నింటిని కొంగున ముడి వేసి బొడ్లో దోపుకుంది. పరవశత్వంతో కాళ్ళు క్రిందికి జారవిడిచి ఊపుకుంటూ భావనావీధుల్లో విహరింపసాగింది.

ప్రపంచంలో గ్రుడ్డివాళ్ళనుకూడా ప్రేమించేవాళ్ళుంటారని మనస్సులో మెదిలే వరకు మీర మొదట సిగ్గుపడింది. మొదట తన వెనకాల వస్తూవుంటే, ఎవడో "రాడీ బాబతు" అనుకుందతణ్ణి. దిక్కులేనిదనిగాని, తననతడు బలాత్కారం చేయడు గదా అని భయపడింది. కాని, అటువంటి అఘాయిత్య కృత్యమేమీ లేకుండా పది, పదిహేను రోజులు దొర్లిపోయాయి. అతడు ఒక్కమాటా మాట్లాడలేదు. ఒక్క దిల్లీ చేష్టా చేయలేదు. కేవలం భిక్షుకుల వీధినుండి బయల్దేరగానే తన వెంట పడడము, యీ తిన్నె దగ్గర రోడ్డు చేరగానే ఆగిపోవడం. ఇదే వరుసదినక్రమంగా ఆ పాద ధ్వని అలవాటైపోయింది.

అతనెవరు, తనెవరు? అప్పుడు తనదొక చిన్న గ్రామం. ఒక పెంకుటిల్లు, ఆ యింటిలో తను, తన చెల్లెలు, తల్లిఉండేవారు. ఆ యింటిలో ఒక చిన్న స్కూలుంది. దాంట్లో నాల్గవ తరగతి వరకే వుండేది. తను నాల్గవ తరగతి పూర్తి చేసింది. తనకు స్కూల్ ఫైనల్ అయినా పూర్తి చేద్దామనివుండేది. కాని, అక్కడ ఆడవాళ్ళకొరకు ప్రత్యేకమైన స్కూల్ లేదు. ఆడదాటి. అని ఆలోచించుకున్నది. ఆమె ఆలోచనకు అంతరాయంచేస్తు, మధ్యాహ్నం దాటి దన్నట్లుగా కూత పెట్టింది. మీర తన ఊహ ప్రపంచమునుండి మేల్కాంచి యీ లోకములో పడింది.

కాలచక్రముతిరిగిపోతూంది. కాని అతనింకా రానేరాలేదు. మీరకు దినములుపుట్టింది. ఆదినములతోనే మీరకు అతని "ఫ్లాట్" జ్ఞాపకానికొచ్చింది. ఒకటి రెండు రోజులు తను ఇబ్బందితో బయటికి రానప్పుడు, ఆ తిన్నెపై కూర్చుంది అతడు ఆలాపనచేస్తు యీ పాటను పాడాడు.

"నా అందాలరాణినీవెగా, కలకరిగించే మదిపులకరించే నంతోషలీలా"

అచ్చం అదేపాట దానిననుకరించి మీరా తాను పాడడానికి ప్రయత్నించింది. ఆమె యింతకుముందు ఎన్నో సినిమా పాటలను కంఠస్థం చేసింది, అయినా యీపాట యెందువల్లనో మొదట తనకే నచ్చలేదు. లయా, రాగమూ, కళ్ళింతప్పిన గుర్రాల్లాగా ఎటోఎటో పోయినాయి. ఆరాటపడే హృదయాన్ని అష్టకష్టాలతో అదిమిపట్టి - చివరకెలాగోగాన్ని సాధించింది.

"నా అందాలరాజా నీవెగా, కలకరిగించే మదిపులకరించే నంతోషలీలా"

అంటూ తన్మయత్వంతో గళమెత్తి ఒకటి, రెండు మార్లు గీతాలాపన చేసింది. దాంతో ఆకొన్న పులిలాగ క్రిందు మీదై ఆమె ప్రియుడు రెక్కలు కట్టుకొని వచ్చివడ్డాడు.

"నా పాట నీకు నచ్చిందా?" అన్నది.

"ఓ నీ పాటకేం, ఇబ్బుతో పడివున్న నన్ను అమాంతంగా లేపుకొచ్చింది" అన్నాడు మీర ఆదుర్దాపడింది.

"ఛా, భయమెందుకూ! ఇప్పుడు పూర్తిగా తగ్గింది" అంటూ ప్రక్కనే కూర్చున్నాడు మధు. కాని, తన మధుకి జ్వరమని తెలిసినంతె పగిలినంత పనైంది మీరకు. తన అంధత్వాన్ని పరిపరివిధాల తిట్టుకుంది. అప్పుడే ఆమెలో ఒక కోరిక అంకురించింది. అతనిని ఒక్కసారి సంపూర్ణముగా పరిశీలించి, యిల్లాంటి సమయముల్లో సకలోపచారాలు చేయాలనే కోరిక ఆమెలో తను నేత్రవైద్యం చేయించుకోవాలను ప్రబలవాంఛగా పరిణమించింది. మొదలే తన వద్ద కొంత డబ్బుంది. ఇప్పుడీ వాంఛా సంక్రమణం తర్వాత మరీ కూడబెట్టాలనే ఉత్కంఠ బయల్దేరింది. కాని, కానీ ప్రోగు చేసి ఓరోజు అతనికి చెప్పకుండానే ఆ పట్టణంలోని నేత్రవైద్య ప్రవీణున్ని కలుసుకుంది మీర. వివిధ యంత్రాలద్వారా నేత్ర ద్వయాన్ని పరీక్షించి వీటికి ఆపరేషన్ చేయాలన్నాడు డాక్టర్.

ఆపరేషన్ బాగా జర్గిపోయింది. డాక్టర్ ఆమె చెవిలో నెమ్మదిగా "ఆపరేషన్ బాగా జర్గిపోయింది. పది రోజుల తర్వాత కట్టు విప్పగానే నీవు చూడగలవు" అన్నాడు.

ఆ మాటకు మీర శరీరం పులకరించింది. ఆనందసాగరములోని ఉన్మత్తపుటలలు, చెలరేగి కట్టలు లాకి పరవళ్ళు తీసినాయి.

ఏనా, పది రోజులు, అబ్బా! యెలా గడిచేది? పదిరోజులంటే, రెండువందల నలుబది గంటలు! ఒక్కొక్క గంట ఒక్కొక్క దినంలా అనిపించింది మీరకు. ఆ గడిమందు యిటు, అటు పోయే నర్సుల్నే బుజం పట్టి లాగి, వాళ్ళ చెవుల్లో "నేనిక నా ప్రియుణ్ణి చూడగలను" అని చెప్పాలనిపిస్తుంది. ఆమెకు నిరంతరం అతని ధ్యాన. ఆమె యింతగా కష్టపడి కళ్ళు తెచ్చుకోడానికి అతణ్ణి ఒక్కసారి చూడాలనే, కన్నబిడ్డలా కనికరించి, కళ్ళు కనిపించేట్లు చేసిన డాక్టర్‌కి కృతజ్ఞతాభివందనలు తెలిపి, మీర తన పూర్వపు వీధికి చారి తీసింది. మనస్సు ఒక్క విషయముపై నిలకడగా లేదు. ఇంకా కొద్దిక్షణాల్లో తానారాతి తిన్నెను సమీపిస్తుంది. అక్కడే ఆమె మధు, తన మానస చోరుడు అక్కడ కూర్చొనివుంటాడు. అతనితో చెప్పకుండా మాయమైనందుకు ఏమనుకుంటున్నాడో? సమ్మిలించి, మనస్సును దొంగిలించి తప్పించుకపోయిందని భావిస్తుండవచ్చును కాని అతనికొరకు యీ బాధలన్నీ పడుతున్నానని అనుకుంటాడా?

మీర తన చూపుల్ని యెటు ప్రసరించడములేదు, కనీసం మార్గం మీదైనా వాలడంలేదు. మున్నుందుకే ప్రత్యేక మాతని మీదికే పరుగెత్తుతున్నాయి. అదుగో అక్కడ ఆ తిన్నెపై కూర్చున్న వాడతడే. అదే ఆర్ద్ర హృదయం పాటనాలపించుచున్నవాడతడే.

'నీఅందాలరాణినీవేగా, కలకరిగించే మదిపులకరించే నంతోషలీలా.''

అదేపాట! అవును ముమ్మాటికి అదేపాట. ఇరువురి ప్రథకు నమాగమానికి నాంది ప్రస్తావన, పలికిన ఆపాట యిప్పుడు తామిరువురి ప్రథకు నందర్శనానికి నాందిగా పరిణమిస్తోంది.

అతని చేరువకు రాగానే, మీర మడమలెత్తి నడువసాగింది. మెల్లగా పిల్లిలా వెనుకనుండి వెళ్ళి అతని కళ్ళు మూసేసింది. ఆనందాన్నర్మతో, ఉక్కిరిబిక్కిరై ఆ బంధనాన్ని విడదీయడానికి ప్రయత్నిస్తూ ఏదో అనాలని నోరుతెరచాడు. కాని మీర ఒకచేత్తో అతనినోటిని మూసేసి "వద్దు యిప్పుడే నీవు మాట్లాడవద్దు నాకు కళ్ళువచ్చినాయి, తెలుసా? ఇంకనుగ్రుడ్డిదానిని కాను, నీకోసమే కష్టపడి యిలాచేశాను. మొట్టమొదట నిన్నే చూడాలని యితర మేమియు చూడకుండా నేరుగా యిక్కడకు పరుగెత్తుకొచ్చాను. ఏది ఒక్కసారి తనవితీరా నీముఖచిత్రాన్ని చూడనీ అతరువాత ఎన్నడయినా మాటలాడుకుందాం" అంటూ అతని బుజాలను పట్టుకొని ఆ పాటున తనవైపుకు త్రిప్పుకుందికాని, ఘోరం ఏదో కుతారాహతం తగిలినట్లే- మీర క్రిందపడిపోయింది.

ఆమె ప్రియుడుకూడా, జనుపాంఖుడే. ఆమెను లేవడానికి ఎంతో ప్రయత్నించాడు. కాని మీర ప్రశాంత నిద్రనొందింది, అంతా నిశీధమయం.



అంతర్జాతీయ యువకర్షక కార్యక్రమంక్రింద అమెరికా సందర్శించనున్న పదహారు మంది యువకర్షక స్త్రీ పురుషులను అమెరికన్ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ అభినందించి పంపుతున్న చిత్రం.

మా 3 సం॥ క్యాష్ సర్టిఫికెట్లను కొని గాని లేక

ఆకర్షణీయమైన వడ్డీరేట్లు గల

కాల్, షార్ట్ టెరమ్ లేక ఫిక్స్‌డ్ డిపాజిట్లు

మొదలగు వ్యవహారాదులలో వేసిగాని,

మీ పొదుపునులాభకరముగా అభివృద్ధి చేయవలసినదిగా అనేకులైన మా ఖాతాదారులను కోరుచున్నాము.

ఎక్కువ శ్రద్ధతోను మరియు త్వరితముగను,

మీ అన్ని విధములైన ఆదాయ, వ్యవహారములలో బ్యాంకింగ్ సేవలు చేయుటకు సంసిద్ధులు.

సంప్రదించండి

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: ఆబిడ్‌రోడ్: హైదరాబాద్-

టెలిఫోన్. నె. 4040 & 4041.



భారత సేవక్ సమాజ్ తాలూకు గ్రామ ప్రచారకుల ద్వితీయ వార్షికశిక్షణ శిక్షణం ఇంద్రప్రస్థ గురుకులంవద్ద మార్చి 1 నుంచి ఒక నెలరోజులపాటు ఏర్పాటు చేయబడింది. ఇండియాలోని వివిధ ప్రాంతాలకు చెందినగ్రామ ప్రచారకులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. కేంద్ర భారత్ సేవక్ సమాజ్ సమాచార శాఖవారు పంచవర్ష ప్రణాళిక ప్రచారం గాంధీజీ సిద్ధాంతాలు, సమాజ కార్యక్రమాలు మొదలైనవాటిలో అభ్యర్థులకు శిక్షణ యిచ్చే నిమిత్తం ఈ శిబిరాన్ని ఏర్పాటుచేశారు ఒక పొరుగు గ్రామంలో శ్రమదానం చేసి శిబిరానికి తిరిగి వస్తున్నగ్రామ ప్రచారకులను చిత్రంలో చూడవచ్చును.

కుమార్ వడ్రంగి

తన లాంటి రహస్యమేమిటో కుమార్‌ను అడిగితే "కార్బొరండమ్ యూనివర్సల్ ఫ్రీలీ గడుసుకాగితంతో సాధ్యపడే మంచి పనిసుమ" అంటాడు.

దక్షమైన పని పెడుగులు రాచదానికి, తక్కువ ధరలో ఎక్కువగా అమ్ముడు పోవడానికి కార్బొరండమ్ యూనివర్సల్ వారి పూరపెట్టిన సానరాళ్ల సహకరిస్తాయని, కుశలత కలిగిన ఇతర చేతివని వాళ్లలాగే కుమార్‌కూ తెలుసు.

కార్బొరండమ్ యూనివర్సల్

గడుసు కాగితములు

ఫ్లింటు (ఇసుక), గార్నెట్, ఎమరీ, సిలికాక్రైటు, సిలికాన్ కార్బైడ్, రోల్సు, బెల్టులు, డిస్కులు, రీము స్టాకులు — కాగితాలో, గుడ్డలో, రెండూ వేరివి వాటిలో వగైరా.



ఈ గుర్తులే గడుసు కాగితముల విశిష్టతను తెలియజేస్తాయి

కార్బొరండమ్ యూనివర్సల్ లిమ్.

హెడ్ ఆఫీసు: "స్వాస్తిక్ హౌస్", 106, అర్మీనియను స్ట్రీట్.

టెలిఫోను: 2941 (4 లైనులు)

కార్యాలయ తిరువత్తియూరు, మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్లు:- మద్రాస్, పాండిచేరి, ఆంధ్ర ప్రదేశ్, కేరళ మరియు మైసూరు రాష్ట్రములకు:

మెసర్స్: ఆర్. సుబ్బురామన్ & కంపెనీ, (ప్రైవేటు) లిమిటెడ్ 11/12, గ్రౌండ్ ఫ్లోర్, బ్రాడ్వే, మద్రాసు-1. 141, గ్రాండ్ నార్తర్న్ రోడ్, సికింద్రాబాద్ (డి)

A. B. C బ్లైండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మంచి పాత్రలు

మిక్కిలి పరిసమైన ధరలు: వజ్రోత్సవ సందర్భంగా

వెంటనే వ్రాయండి.

పసియన్ లైసికిల్ కాంపోనెంట్స్

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు

161, యరవాడ - పూనా.

విశ్వశాంతికి మహోత్కృష్ట సాధనాలు

(3 వ పేజీ తరువాయి)

త్రిత్వసూత్రముగల ఇంజీలు (గొలుసు) కు పై పేర్కొనబడిన మధ్యావస్థ (సమాలోచనము) యను కడియము (తత్వము) సహానుభూతి న్యాయాధీన తచే తదితర తత్వాలను సమన్వయం చేయ చున్నది. దీని ఉత్థాపనము వలనకదా పతితులైన మానవులు శ్రేయోభివృద్ధికై ప్రయాణము సాగిం చుచున్నారు. మానవుడు ప్రేమ సహానుభూతి నిమిత్తమే! యాపాండ యున్నాడు. ప్రేమ సహానుభూతి త్యాగము లేకదా! మతము, వేదాంత విజ్ఞానములకు మూలసూత్రములు- ప్రేమ, ఐక్యత, పమ్మేళనముతో నుండుటకు అన్ని మతములు బోధించు చున్నవి కదా! "ఆత్మవత్ సర్వ భూతాని" అను విషయము ఉప నిషత్తులు ఘోషించుచున్నవి.

విశ్వ ప్రకృతి వివంది తంత్రులను నియమాను కూలముగా మీటి నప్పుడేకదా! మానవునకు సుఖానందము చేకూరుట. సర్వవిధములైన మనో వికారములను తొలగించుచు నీతి, నీతియని, పోయినప్పుడేకదా బ్రహ్మాండమును శిల్పించి పరిపూర్ణుడైన విశ్వకర్మ దర్శన లీలానుభూతి పొందగలశక్తి కల్గుట. సృష్టిభూతములన్నిటిని ప్రేమించినప్పుడే కదా! యియ్యది సుసాధ్యమగుట "తత్వేశ్వరస్సర్వ భూతానాం" అను శ్రుతివాక్యమప్పుడే సుగుణమగును.

బాహ్య వికారములకు లోబడిన కొలది మానవుడు పతితుడగుటకు మార్గము లేర్పడును. అట్లు కాకుండుటకై సజీవజ్ఞానియైన, మానవుని శరణుపొందుము-ఆయన తన మనోధార అత్యున్నత శాస్త్రములకైవు ప్రవహింపన్ జేయును "ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యాం జగత్ తేన త్యక్తేన భుంజీథా మా గృధః కస్య స్విద్ధనం" అనగా విద్యాయా అమృతమశ్నుతే విద్యయా విద్యాం చ యస్తద్వేద ఉభయం సహ అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయా అమృతమశ్నుతే అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలాన్ ఇతి శాంతః అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః సర్వం ఖల్విదం బ్రహ్మ నేహ నానాస్తి కించన మృత్యోః స మృత్యుమాప్నోతి యఇహ నానేవ పశ్యతి మనసైవేదమాప్తవ్యం నేహ నానాస్తి కించన మృత్యోః స మృత్యుమాప్నోతి యఇహ నానేవ పశ్యతి అణోరణీయాన్ మహతో మహీయాన్ ఆత్మాస్య జంతోర్నిహితో గుహాయాం తమక్రతుం పశ్యతి వీతశోకో ధాతుప్రసాదాన్ మహిమానమీశం పశ్యతి వీతశోకో యోవేద నిహితం గుహాయాం అజో నిత్యః శాశ్వతోయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే సర్వ



బ్రాంచీలు:-
[1] పత్థర్ ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర.
[3] దబీర్ పుర. [4] వరంగల్.
[5] విజయవాడ.

ప్రెసిడెంట్
ఫౌన్ టెన్ పెన్

రేడియో

హైద్రాబాద్

105.4 మీటర్లు (40 కిలోసై)

సోమవారం, మే 26

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ). భారతి కీర్తన వివరణ, 7-00 తె-వా, 7-15 నూర్జహాన్ లేగం:తుమ్రీ, 7-30 పండరీనాథ్: తల్లా, 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠము, 8-45 పండరీనాథ్:తల్లా, 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 సుగమ్ సంగీత్ (భ), 12-50 మ-వా, 1-00 వాద్యగూంజార్ (భ), 1-10 గానలహరి (భ), 1-50 ఉ-వా, 2-00 వాద్యసంగీత్ (భ), 2-10 తె-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? జానపద గేయము, భూమిని సేద్యాస్త్రముగా చేయడము వ్రసంగము, రేయింగల విన్నపములు, వేరుసెనగ సాగు ప్రసంగము, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ కొత్త గాలి మము రూపకము, 7-30 ప్రస్తుత విశేషము ప్రసంగము, 7-40 చిత్తగించవలెను ప్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 నోరి నాగభూషణం:వయొలిన్, 8-45 గీతావళి (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సుగమ సంగీత్ (భ), 9-45 నూర్జహాన్ లేగమ్: తుమ్రీ దాదా, 10-00 పండరీనాథ్:తల్లా, 10-15 నూర్జహాన్ లేగం:తుమ్రీ, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని: పదాలు (ప్రేమ్చాంద్) కీర్తనలు (ఎ.కె), 7-00 తె-వా, 7-15 వాసా కృష్ణమూర్తి: వీణ (ఎ.కె), 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 1-00 సుగమ సంగీతము (భ), 1-30 శాస్త్రీయ వాద్యసంగీతము (భ), రామ్ నారాయణ్: సారంగి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రస్తుత విశేషము ప్రసంగము (హైద్రాబాద్ నుండి కిలే). 7-40 చిరామసంగీతము (భ), 7-45 ద్వారం నరసింగరావు: వయొలిన్ ద్వారం దుర్గాప్రసాదరావు: వయొలిన్ యెల్లా పోమన్న, మృదంగం, 9-00 అం-వా 9-15 ది (యునెస్కో రికార్డింగ్) ఆంగ్ల ప్రసంగం. 9-30 ఫిల్మ్ గీతాలు (భ), 9-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నేటి సాంఘిక సమస్యలు:

వీరేశలింగం వర్ధంతి లక్ష్యమేమిటి?

"సుర మౌళి"

రేపు 27వ తేదీన యుగపురుషుడు కీ॥శే॥ కందుకూరి వీరేశలింగంపంతులు గారి వర్ధంతి ఆంధ్రదేశచరిత్రలో ఒక మరువరాని మలుపాన్ని ఆయన సృష్టించారు. ఆంధ్రప్రజల సాంఘిక జీవనాన్ని తీర్చిదిద్దడానికి ఆయన తన జీవిత సర్వస్వాన్ని ధారపోశారు. ఆయన ఏ సంస్కరణలాలాలాన్ని నిర్మూలించడానికి కృషిచేశాడో అవి నేడుకూడా సమాజాన్ని కలుషితం చేస్తున్నాయి నేటికీ ఆయన ఆశయపూర్తి జరుగలేదు.

ఆయన కాలానికి ఆంధ్రదేశంలో మూఢాచారాలు విపరీతంగా పాతుకుని ఉండేవి కన్యాశుల్కం తీవ్ర దురాచారం ఉండేవి తలిదండ్రులు తమ పసిపిల్లల్ని ముసలివాళ్ళకిచ్చి పెండ్లిచేసేవారు. ఆ విధంగా వృద్ధుల్లో దీపం పెట్టడానికి తమ కుమార్తెల గొంతులు కోసినందుకు లంచాలు పుచ్చుకునేవారు. అ లంచాల మారుపేరే కన్యాశుల్కం.

ఈ కన్యాశుల్కం అనే ఆచారం క్రమంగా పెరిగి ఆడపిల్లల వ్యాపారం చేసే స్థితికి దిగజారింది. ఆరవదేశంలో కొందరు ఆడపిల్లల్ని కొని వారిని మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనే వృద్ధులకు అమ్మేవారు. ఈ దురాచారం నేటి సమాజంలో చాలా వరకు తగ్గింది. కాని దీనివల్ల కలిగే దుష్ఫలితాలు మాత్రం తగ్గలేదు. ఆ వాడు "కన్యాశుల్కం" అనే దురాచారం వృద్ధవివాహాలకు ఆలంబనగా ఉంటే నేడు 'వరకట్నపిశాచం' వారికి అండగా ఉన్నది. ఆడపిల్లలను కన్న తలిదండ్రులు వరులుకోరిన వరకట్నాలు ఇవ్వలేక తమ పిల్లల్ని ముసలివారికి ముడిపెడుతున్నారు.

ఆంధ్రప్రదేశ శాసనసభ వరకట్ననిషేధ శాసనం చేసింది అయితే ఈ దురాచారం కేవలం శాసనంచేతనిర్మూలించలేదు కాదు. సమాజంలో బలమైన ప్రజాభిప్రాయం ఏర్పడాలి. ఈ దురాచారాన్ని నిర్మూలించడానికి ఏకైక మార్గం యువతీ యువకుల త్యాగం. వీరేశలింగం పంతులుగారి వర్ధంతిసందర్భంలో ఆంధ్రయువతీ యువకులు శపథం చెయ్యాలి. బ్రహ్మచారిగా ఉన్నా సరే-కట్నం పుచ్చుకొని పెళ్ళిచేసుకోనని యువకులందరూ శపథంచెయ్యాలి. కట్నం పుచ్చుకునే యువకుని పెళ్ళిచేసుకోనని యువతులందరూ శపథం చెయ్యాలి.

బాల వితంతు సమస్య

పంతులుగారివాటి 'కన్యాశుల్కం' అనే దురాచారం సమాజంలో అనేకమంది బాల వితంతువుల్ని సృష్టించింది. ముక్కు పచ్చలారకముందే పెళ్ళిళ్ళు చేయించుకున్న పసిపిల్లలు, జీవితం అంటే ఏమిటో తెలుసుకోకముందే భర్తృ విహీనలై జీవితాంతం బ్రహ్మచర్యం అవలంబించవలసి వచ్చేది. ప్రకృతి సిద్ధమైన కోరికలను చంపుకోలేక కొంగదాటుగా వారు తమ కోర్కెల్ని తీర్చుకునేవారు. తరువాత గర్భస్రావాలూ, భ్రూణహత్యలూ మామూలై పోయాయి. ఈ విధంగా వైధవ్యతనంచెందిపోయింది. వితంతువులు కాగానే వీరిలో చాలామందితమ తమ పుట్టింట్లకు పొయ్యేవారు. తలిదండ్రులు కొంతఅస్తి ఈ ముసలి అల్లుండ్ల రావువల్ల సంపాదించుకునేవారు. కాని వారి అవస్థచెప్పనలవికాదు ఈ వితంతువుల జీవితం చాలా దుర్భరంగా ఉంటుంది. వీరు కురుల్ని కలిగి ఉండటానికి అర్హత లుకాదు. ప్రొద్దున్నే లేచి వీరిముఖంచూస్తే అశుభం. తోడబుట్టిన అన్నలు వారిభార్యలు వీరిని నిరంతరం శాల్కుకు తిరుగుతారు.

కొందరు దురలవాట్లకు లోనయిన వితంతువులు. తమ రహస్యాలు బయటపడకుండా ఉండటానికయితే నేమి, తమ కార్యకలాపాలకు భంగంరాకుండా ఉండటానికైతేనేమి ఇంట్లో ఉన్న కుటుంబస్త్రీలనుకూడా వ్యభిచారానికి ప్రోత్సహించేవారు. ఎదుటి వారూ దొంగలియినప్పుడు పట్టుబడే అవకాశాలు తగ్గుతాయి.

సమాజంలో ఈ దురలవాట్లు నేటికీ ఉన్నాయి. పంతులుగారి వర్ధంతిసభలు జరుగుతూనే ఉన్నాయి- ఆయనకు ఆంధ్రప్రజలు శ్రద్ధాంజలులర్పిస్తూనే ఉన్నారు.

ఏ సమస్యగాని పరిష్కరింపబడకుండా మిగిలిఉన్నంతకాలం అది నేటి సమస్యగానే పరిగణింపబడుతుంది. స్పృశ్యాస్పృశ్యుల యుగంవచ్చినా మన సమాజం పాతఆచారాలను మార్చుకోనందుకు విచారించాలి. వాటిని మార్చడానికి కృషిచెయ్యాలి. సమాజ గమనాన్ని వేగంచెయ్యాలి: స్వాతంత్ర్యం వచ్చి పదేండ్లయినా సమాజం ఎంత ముందుకుపోయింది? సమాజం ఎంత అభివృద్ధిని సాధించినట్టు? అని ప్రశ్నించుకొని ఆచారాలను అవలంబించేసుకోవాలి.

లాలూ ఈ సమస్యలే [illegible] కలకత్తాలోనూ ఈ సమస్యే నాట్యంచేస్తున్నది. వీన్ని సమూలంగా నిర్మూలించేయడానికి యువకులు నేడు పూనుకోవలసి ఉన్నది.

భారతస్వాతంత్ర్యంకోసం జరిగిన మహాజాతీయ పోరాటం 1891నుండి కూడా సంస్కరణలతో కలసి ఉద్యమించింది. కాంగ్రెస్ మహోద్యమంతోపాటే సంఘ సంస్కరణ మహోద్యమాలు కూడా జరిగేవి. కాలక్రమేణ కాంగ్రెసు కేవలం రాజకీయఉద్యమంగా మారింది. సంఘ సంస్కరణల్ని కూడా తమ కార్యక్రమంలో భాగంగా తీసుకొని అమలు జరుపుతున్న రాజకీయపార్టీ ఒక్కటి కూడా లేకపోవడం శోచనీయం. ఇది ఇలాగే కొనసాగితే ఏమవుతుంది?

దేశంలోని యువకులందరూ కూడా వీరేశలింగంపంతులుగారి వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆ రోజున ఒక్కటిగా అయినా ఆశయపూర్తికి మరం కృషిచేసిన వారమవుతాం. మన సమాజాన్ని నాలుగు కాలాలపాటు సుఖముగా రక్షించుకోగలుగుతాం.

కర్తవ్యాలు

యువతీయువకులు చేయవలసినవి:

(1) నేను వరకట్నం పుచ్చుకోను పుచ్చుకొనేవారిని పెండ్లాడను.

(2) నేను నా కులంలోని వ్యక్తిని పెండ్లాడను.

(3) వితంతువును కాని, వ్యభిచార గృహాలనుండి విముక్తం చేయబడి పునర్జన్మపొందినయువతిని కాని పెండ్లాడుతాను.

(4) ఎవరినీ "కులం" గురించి అడుగను; ఎవరికీ "కులం" గురించి చెప్పను; ఎవరి "కులం" గురించీ ఆలోచించను. మేధావులూ, పెద్దలు చేయవలసినవి.

(1) నా సంతతిచేత పైశవధాన్ని చేయించి వారినందుకు ప్రోత్సహిస్తాను.

(2) నాకలం, నావాక్కు, నాకున్న సర్వశక్తుల్ని సాంఘిక దురాచారాలనుమూలమావడానికివినియోగిస్తాను.

(3) ఏ ఉద్దేశంలోనైనా వ్యభిచార గృహాలకు వెళ్ళను; ఇతరులు వెళుతుంటే నిరోధిస్తాను

(4) నేను లంచాలు ఇవ్వను, పుచ్చుకోను.

సమాజంలో రాజకీయ ఉద్యమాల ద్వారా తెచ్చేమార్పు, శాసనాల ద్వారా, పదవుల మార్పిడి-అధికారం చేతులు మారడంద్వారా జరుగుతుంది కాని సాంఘిక సమస్యలు సమంలో మార్పుద్వారానే పరిష్కరింపబడతాయి. సంఘసంస్కరణ అంటే నిజానికి అది వ్యక్తి సంస్కరణే. నియమబద్ధజీవితం వ్యక్తిలో ఆధ్యాత్మికతాన్ని పెంపొందిస్తుంది. తాము నమ్మిన ఆశయాల కనుగుణమైన కొన్ని సూత్రాలను చేసుకొని, వ్యక్తులు వాటికి బద్ధులైపోవాలి. సంఘంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, వ్యక్తులందరి సంస్కారంపైన వారి నియమబద్ధ జీవితం పైన ఆధారపడి ఉంటాయి పైశవాలు అలాంటి సూత్రాల్లో కొన్ని వాటి ఆచరణ వ్యక్తి సంస్కరణకు సాధన.

మోటార్‌లో నిప్పంటుకొని ఒకని మరణం

మరొకరికి తీవ్రగాయాలు

రాయ్‌పూర్, మే 24

రాజనందగామ్‌కు వెళ్ళుచున్న ఒక ట్రక్ లోగల ఇంధనతైలానికి నిప్పంటుకొనడంవల్ల దానిలోగల ఒకరు మరణించారు. ఇంకొకరికి తీవ్రంగా గాయాలు తగిలాయి. మోటార్ శకటంలోగల ఒకరు అగ్గిపుల్లను వెలిగించడంలో ఈ ప్రమాదం జరిగినది.

Rc. No. 6/44/57 నోటీసు

డిప్యూటీ కలెక్టర్ ఆఫీసు
కొత్తగూడెం.
తేది 7-5-1958

పిటిషనరు: శ్రీ ఎంద్రాపల్లి [illegible] - కేసు నెం. 6/44/57
రెస్పాండెంటు: పొట్లు రోశయ్య - కేసు నెం 44.
శ్రీ పొట్లు రోశయ్య తండ్రి పకీరయ్య.
సాక్షి: వెలెక్ వారు. తా॥ పాల్వంచ. జిల్లా ఖమ్మం.

ఇందు మూలముగా యీ కేసులో రెస్పాండెంటుకు తెలియపరచుట ఏమనగా పై కేసులో విచారణ 28-5-58 వ తేదిన జరుపబడును. కావున మీరు స్వయముగాగాని, లేక ప్లీడరు ద్వారాగాని సదరు తేదిన గం॥ 11 లకు యీ ఆఫీసులో హాజరుఅయి పిటిషను విచారణ నిర్వహించుకొనగలరు లేని యెడల ఏకపక్షముగా విచారణ జరిపి తీర్పునివ్వబడును. తరువాత యేవిధమైన ఆక్షేపణలు ఆమోదింపబడవు

డిప్యూటీ కలెక్టర్
కొత్తగూడెం.

RO No 7/44/57 నోటీసు

డిప్యూటీ కలెక్టర్
ఆఫీసు కొత్తగూడెం.
తేది 7-5-1958.

పిటిషనరు: శ్రీమతి పత్తిరాజు రామమ్మ, కేసు నెం. 7/44/57
రెస్పాండెంటు: పొట్లు రోశయ్య కేసు నెం 44.
శ్రీ పొట్లు రోశయ్య తండ్రి పకీరయ్య.
సాక్షి: వెలెక్ వారు. తా॥ పాల్వంచ. జిల్లా ఖమ్మం.

ఇందు మూలముగా యీ కేసులో రెస్పాండెంటుకు తెలియపరచుట ఏమనగా పై కేసులో విచారణ 28-5-58 వ తేదిన జరుపబడును. కావున మీరు స్వయముగాగాని, లేక ప్లీడరు ద్వారాగాని సదరు తేదిన గం॥ 11 లకు యీ ఆఫీసులో హాజరుఅయి పిటిషను నిర్వహించుకొనగలరు లేని యెడల ఏకపక్షముగా విచారణ జరిపి తీర్పునివ్వబడును. తరువాత యేవిధమైన ఆక్షేపణలు ఆమోదింపబడవు

డిప్యూటీ కలెక్టర్
కొత్తగూడెం.

4వ సంయుక్తవారం
ఫిలిమ్ ఇండియా కార్పొరేషన్ వారి
సోనె - కి - చిడియా
తారాగణం: నూతన్, బాలరాజ్ సహాని, ప్రతిమాదేవి, కుంకుం, నజీర్,
అశోక్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
నేడు 8 ఆటలు: 8-30; 2-30; 6-30; 9-30 గం॥
Trupix ఏకయువిలీస్

29-5-58 నేటి నుండి సంయుక్త శతదినోత్సవము
బి. ఏ. యస్. ప్రొడక్షన్స్
దేవులమ్మ

దీపక్ మహల్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
నేడు 8 ఆటలు - 3-30; 6-15; 9-30 గం.
మరియు రాజరాజేశ్వరి వరంగల్.
[Cima] నవయుగ రిలీజ్.

4వ విజయవంతమైన వారము
కన్నుల మిరుమిట్లు గొలుపు కత్తి యుద్ధములు మనోహర నృత్యములు
నేషనల్ టాకీ డిస్ట్రిబ్యూటర్స్ సమర్పించు
శివకామిని వారి
"వీరఖడ్గం"
[తెలుగు]

తా॥ ఎమ్. జి. రామచంద్రన్, టి. ఆర్. రాజకుమారి, ఎ. ఎస్. సరోజ, ఇ. వి. సరోజ, టి. ఎస్. బాలయ్య, అంగముత్తు, చంద్రబాబు,
వెంకటాచలమ్
దర్శకత్వం: శ్రీరామన్న. సంగీతము: ఆదిరాజ
కమల్ & అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
Trupix నేడు 8 ఆటలు: 2-30, 6-15 9-30 గం॥
ఫ్రియా రిలీజ్

22 వ సంయుక్త వారం
వినోదములోను, ప్రజాభిగ్రహములోను అసమానమైన చిత్రం.
ఫిల్మిస్థాన్ వారి
'తుమ్‌సా నహీ దేఖ్'
(హిందీ)

తా॥ కిషోర్ కుమార్, అమితాభ్, మధుబాల, టి. ఎల్. వ్యాస్.
సంగీతము:- ఓ. పి. నాయర్
దిల్ షాద్ - హైదరాబాద్.
మరియు:- భారతి - ఉస్మానియా. అశోక్ - సికింద్రాబాద్.
అగస్త్య చిత్రమందిర్ - కాంగో.
Cima ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

8 వ సంయుక్త వారము.
అందలేదేవి ఎన్.టి.రామారావు రాజసులోచన-

పూర్ణా
పొన్నలూరి బ్రదర్స్ వారి శోభ
కిరణ్ టాకీస్ & చిత్ర టాకీస్ & మార్కండేయ
హైదరాబాద్.
(CIMA)

30-5-58 శుక్రవారం సా॥ 2-30 గం॥
గొప్ప విడుదల.
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
“ వీర పరితాప్ ”
[తెలుగు]

తా॥ శివాజీగణేశన్ - పద్మిని- కన్నాంబ- నంబియార్ - తంగవేలు- రాగిని- పౌలన్.
దర్శకత్వం:- టి. ప్రకాశరావు.
ఒకే వ్యాయము:
దీపక్ మహల్ ప్యారడైజ్
హైదరాబాద్. సికిందరాబాద్.
తదుపరి మార్పు:- రాజరాజేశ్వరి- వరంగల్, నవయుగ రిలీజ్.
(Trupix)

వేటిరాత్రి వేటిరాత్రి
ఆశ్చర్యము, ఆనందము, సంగీతముతో ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించిన మేటిచిత్రం
సూపర్ పిక్చర్స్ వారి
* నయా పైసా *

తారాగణ జానీవాకర్, చాంద్ ఉస్మాని, కృష్ణకుమారి, ఆగా, షమ్మి, కాంచనమాల, నాదిర.
ప్రొడ్యూసర్ అండ్ డైరెక్టర్.- ఆస్పి.
సంగీతం:- మహేందర్.
జమ్‌ఖుద్ మహల్ & ప్లాజా
హైదరాబాద్. సికిందరాబాద్.
నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
సోమవారమునుండి గురువారము వరకు జమ్‌ఖుద్ మహల్‌లో మాత్రము సా॥ 3-30 గం॥ ప్రత్యేక మాటిని.
త్వరలో వస్తున్నది: పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్.
Trupix మ్యూజికల్ పిక్చర్స్ రిలీజ్

గ్రంథాలయోద్యమ నిర్వహణకు నాల్గుమండలాలు

రాష్ట్ర గ్రంథాలయ కార్యవర్గ నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యనిర్వహణ సమితి సమావేశం 17వ తేదీన రాజమహేంద్రవరంలోని శ్రీ గౌతమీ గ్రంథాలయంలో జరిగింది. సంఘోపాధ్యక్షులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు. హైదరాబాద్‌లోని సంఘ కేంద్ర కార్యాలయాన్ని హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ భవనము నుండి చిక్కడపల్లి శాంతి నివాస్ కోఆపరేటివ్ కాలనీలో నున్న సంఘ సహాయకార్యదర్శి శ్రీ కోటాటి నారాయణరావు యింటిలోనికి మార్చుటకును, ఆంధ్రప్రదేశమును నాలుగు మండలములుగ విభజించి ఈ దిగువ విధంగా ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమయినది.

1. పూర్వాంధ్ర మండలం విజయనగరంలో 2. [శ్రీకాకుళం, విశాఖపట్నం, పార్వతీపురం]
2. మధ్యాంధ్ర మండలం- పటమటలంకలో. (పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ఖమ్మం)
3. దక్షిణాంధ్ర మండలం. [కార్యస్థానం నిర్ణయం కార్యదర్శికి వదలడమయినది. నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలు]
4. పశ్చిమాంధ్ర మండలం హైదరాబాదులో హైదరాబాదు, మెదకు, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మహబూబునగరు, నల్లగొండ, వరంగల్ జిల్లాలు].

31వ ఆంధ్రదేశ గ్రంథాలయమహాసభను జులై 18, 19, 20 తేదీలలో శ్రీకాకుళంజిల్లా పొందూరులో జరుపుటకు నిర్ణయిస్తూ మహాసభ అధ్యక్ష, ప్రారంభకులను ప్రదర్శనావిష్కర్తలుగా ఆహ్వానించ దగినవారిని సూచించడమయినది. దిగువవిధంగా శాఖా సమావేశాలకు అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడమయినది.

[1] ప్రచారశాఖా సమావేశం శ్రీ కోటాటి నారాయణరావుగారు అధ్యక్షులు: శ్రీ జయంతి కామేశ్వరరావు గారు కార్యదర్శి.

[2] వయోజన విద్యాశాఖ సమావేశం శ్రీ వారి ఆదిశేషయ్యగారు అధ్యక్షులు; శ్రీ వెలుదురుపల్లి పార్వతీశంగారు కార్యదర్శి.

[3] నిర్వహణశాఖా సమావేశం- శ్రీ అబ్బూరి రామకృష్ణారావుగారు లేక శ్రీ కామరాజు బాపయ్యగారు అధ్యక్షులు; శ్రీ బుక్కపట్నం వెంకటరంగాచారి కార్యదర్శి.

అర్ధశతాబ్దికిపైగా ఆంధ్రదేశంలో నిర్విరామంగా కృషి చేస్తూ రాజకీయ, పాంథిక కార్యక్రమాలన్నింటికీ అండగానిలిచి విశాలాంధ్రోద్యమాన్ని రూపొందించడంలో ప్రధాన భూమికను నిర్వహించిన ఆంధ్రప్రదేశ గ్రంథాలయ సంఘ ప్రతినిధిని ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా నామినేటు చేయుట ఎంతయినా హర్షణీయమనియు, యీదృష్ట్యా 20 సంవత్సరాలపైగా సంఘాధ్యక్షులుగా నున్న శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారిని సభ్యులుగా నామినేటు చేసినచో సరి అని ఆంధ్రప్రదేశ గవర్నరును కోరుచూ తీర్మానించడమైనది. ఈ సందర్భమున శ్రీ హరిసర్వోత్తమరావు యీ సంఘాధ్యక్షులుగా మాత్రమేగాక ఆంధ్రదేశ రాజకీయ సాంఘిక విద్యాంతరంగములలో చేసిన సేవను వ్యక్తీకరించుచు ఆంధ్రదేశమంతా మెచ్చు గుర్తింపు యీవిషయమును గవర్నరుదృష్టికి తేవడమైనది.

(ఎ.సి.)

బెంగుళూరు-బొంబాయి విమానం ఆలస్యం

హైదరాబాద్, మే 24

బెంగుళూరునుండి బొంబాయివెళ్ళవలసిన్న విమానం యంత్రం చెడిపోయిన కారణంగా రెండు గంటల పాటు బేగంపేట విమానాశ్రయంలోనే ఆగిపోవలసి వచ్చింది. లోటుపాట్లు సవరించ బడినతర్వాత ఆ విమానం 11-30 లకు బొంబాయికి బయలు దేరింది.

శ్రీ సంజీవరెడ్డిలో నిక్షిప్తమైనది ప్రకాశం గారి శక్తి

ముఖ్యమంత్రి జన్మదినోత్సవంలో శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు ప్రశంస

(స్వ-వి)

గుంటూరు, మే 24

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 46వ జన్మదినోత్సవ సందర్భంలో అరండలుపేట మండల కాంగ్రెసుకమిటీయాజమాన్యాన బహిరంగసభ ఏర్పాటు కాబడినది. శ్రీ వున్నవ లక్ష్మీనారాయణ పంతులు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు (మున్సిపల్ వైస్ మన్) మాట్లాడుతూ, శ్రీ నీలం సంజీవరెడ్డి స్వశక్తి ఆచారమనీ, ఆస్వశక్తి వలననే ఆయన అనేక ఘనకార్యాలు చేశారనీ ఈ నాకు ఈబిష్టుకువాజరు ఎలాగో, ఆంధ్రప్రదేశ్‌కు సంజీవరెడ్డి అలాంటి వ్యక్తి అనీఅన్నారు. ప్రకాశంగారికిఆయనకు గల సాన్నిహిత్యం గూర్చి ప్రసంగిస్తూ ప్రకాశంగారు పోనూ ఆయన సంజీవరెడ్డిలో ప్రవేశించారనీ, గురువు దగ్గర శుశ్రూషఅనేది ఎంతోశక్తి వంతమైనదనీ, అది వృథాగాపోదనీ, శ్రీ నీలం సంజీవరెడ్డి చరిత్ర పిల్లలకు చెప్పదగినదనీ శ్రీ నరసింహారావు అన్నారు. మునిసిపల్ మాజీ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడుతూ, శ్రీ నీలం సంజీవరెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నారనీ, మరల మరల మనకు ఆయన ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు గలవనీ అన్నారు.

జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వున్నవ చింతయ్య ప్రసంగిస్తూ, శ్రీ నీలం సంజీవరెడ్డి రాయలసీమను రత్నాలసీమగా మార్చిన ముఖ్యులలో ఒకరనీ, ప్రజల ఆదరణాభిమానాలను చూరగొన్నవ్యక్తి అనీ, ఉన్నత పదవులలో ఉన్నా శీలానికి భంగం తెచ్చుకొనని వ్యక్తి శ్రీ నీలం సంజీవరెడ్డి అని అన్నారు.

జిల్లా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ జి ఆర్. కె. రెడ్డి ఉపన్యసిస్తూ, క్రమశిక్షణ అంటే ఏమిటో కార్యరూపేణ చూపినవ్యక్తి శ్రీ నీలం సంజీవరెడ్డి అనీ, ప్రజాసేవయే పరమావధిగా పెట్టుకొని ఆయన పనిచేస్తున్నారనీ, ప్రజాసమస్యలను సానుభూతితో ఆయన పరిష్కరిస్తున్నారనీ అన్నారు.

శ్రీ వి. సత్యనారాయణరెడ్డి, శ్రీ ఎస్. నాగేశ్వరరావు, శ్రీ మారాసు నాగయ్యకూడా ప్రసంగించారు.

తేనీటి విందు

గుంటూరు మ్యునిసిపల్ కమీషనరుగాఉన్న శ్రీ వి.ఎస్. వాసుదేవన్ బి.ఎ. హైదరాబాదునకు స్థానిక పరిపాలనాశాఖ అసిస్టెంటు ఇన్స్‌పెక్టరు జనరల్‌గా వెళ్లుచున్న సందర్భాన్ని పురస్కరించుకొని, ఆర్.వి.ఎస్. రావు అండ్ కంపెనీ ఆవరణలో శ్రీయుతులు ఆర్.వి.ఎస్. రావు, డి. సత్యనారాయణమూర్తి (లక్ష్మి పిక్చరు ప్యాలసు అధిపతులు) సిడ్కోలు తేనీటి విందును జరిపారు. —...

“భారతదేశపు సంపద” నాలవ సంపుటి ప్రచురణ

న్యూఢిల్లీ, మే 24

“భారతదేశపుసంపద” అనే పేరుతో ప్రచురించబడుతున్న సంపుటాలలో నాల్గవ సంపుటాన్ని శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన సంస్థ చెలువరించింది. ఈసంపుటిలో భారతదేశపు భాషాపరిశ్రమలను గురించి మధ్యరకం కుటీర పరిశ్రమలను గురించి మొత్తం 91 వ్యాసాలున్నాయి. ఇంగ్లీషు అక్షర క్రమంలో ఎఫ్ అక్షరంనుంచి హెచ్ వరకూ ఆయా విషయాలపై వ్యాసాలు యిందులో పొందుపరచబడ్డాయి. ఈసంపుటిలో మొత్తం 304 పుటలున్నాయి, ఆర్టు కాగితంమీద ముద్రించబడింది నాలుగువర్ణచిత్రాలున్నాయి. ఈసంపుటి ఖరీదు 25 రూపాయలు.

వ్రాతప్రతులను నమోదు చేసుకునే అవకాశం

న్యూఢిల్లీ, మే 24

కాపీరైటు కార్యాలయంలో యీ మధ్య ప్రచురితంకాని గ్రంథాలవ్రాతప్రతులు కూడా నమోదు చేయబడ్డాయి:

ప్రచురించబడని గ్రంథాల వ్రాతప్రతులను నమోదుచేసుకునేందుకుఅవకాశం ఉండాలని రచయితలు చాలా కాలంగా కోరుతున్నారు. కొత్తగా అమలులోనికివచ్చిన కాపీరైటు చట్టములో అటువంటి అవకాశాన్నికల్పించే నిబంధన చేర్చబడింది.

వ్రాతప్రతులను రిజిస్టరు చేసుకోగోరేవారు తమ దరఖాస్తుతోపాటు ఆ వ్రాతప్రతినిగానీ దాని అందులో కొన్ని భాగాలు కానీ కాపీరైటు కార్యాలయానికి పంపుతారు. అప్పుడు కాపీరైటు కార్యాలయం వారు ఆవ్రాతప్రతిని నమోదుచేసి దానిపై ఆకార్యాలయం ముద్రను వేసి తిరిగి ప్రతిని గ్రంథకర్తకు పంపివేస్తారు.

అదనపు పోలీసుదళం

హైదరాబాద్, మే 24

కడపజిల్లా కొమ్మనూతలగ్రామం, దాని శివారు శాతిరెడ్డిపల్లెలో అదనపు పోలీసుదళమును అట్టి పెట్టుటకై లింగాలపోలీసు స్టేషనుకు అదనంగా మంజూరు చేసిన ఇద్దరు హెడ్ కానిస్టేబిల్స్, 10 మంది కానిస్టేబిల్స్‌గల శాశ్వాలిక అదనపు పోలీసు దళమును 20-5-1958 నుండి ఇంకా 3 నెలల వరకు అక్కడ ఉంచుటకు ప్రభుత్వం అనుమతించింది.

—

ఢిల్లీలోని మీర్జాగాలిబ్ గృహం

న్యూఢిల్లీ, మే 25

ఢిల్లీలో సుప్రసిద్ధ ఉర్దూకవి మీర్జాగాలిబ్ ఇల్లు శిథిలావస్థలో ఉందనీ అందువల్ల ఆ ఇంటిని స్వాధీన పరుచుకుని దానిని గాలిబ్ స్మారక చిహ్నముగా మార్చేందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకునే టట్లు సాహిత్య అకాడెమీ కృషి సాగించాలని సాహిత్య అకాడెమికి చెందిన ఉర్దూ సాహిత్య వలహా సంఘం యీ మధ్య యిక్కడ సమావేశంలో ఒక తీర్మానం చేసింది.

—

కోడిపుంజువారు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశంకమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం.4941
హైదరాబాదు, మే 24
120-శేర్లు. వల్లా ఒక్కంటికి

కొడ్డుబియ్యం	48-0-0	50-0-0
వెంబర్లు కొ॥	51-0-0	53-0-0
పాంబర్లు కొ॥	59-0-0	62-0-0
పాంబర్లు పా॥	68-0-0	78-0-0
మాకలు	25-0-0	32-0-0
వరంగల్ సాం॥కొ॥	62-0-0	66-0-0
కందులు పెద్దవి	45-0-0	47-8-0
కందులు చిన్నవి	41-0-0	48-0-0
చినుములు	58-0-0	59-8-0
పెసలు	40-0-0	41-0-0
వెల్లిరి	35-0-0	40-0-0
పెసర్లు కొత్తవి	59-0-0	60-0-0
తెల్లజొన్నలు	82-0-0	86-0-0
ఎర్రజొన్నలు	80-0-0	81-0-0
మరపాయలు	130-0-0	175-0-0
పసుపు	49-0-0	50-0-0
వుల్లిగడ్డ కొ॥	8-0-0	11-8-0
చింతపండుకొ॥	35-0-0	43-0-0
చింతపండు పా॥	20-0-0	26-0-0
వల్లవలువులు		36-8-0
తెల్లనువ్వులు	100-0-0	116-0-0
కోధన్ శక్కర	(సం॥18)	107-8-0
పెద్దకందిపప్పు	60-0-0	70-0-0
చిన్నకందిపప్పు	54-0-0	58-0-0
సెనగపప్పు	46-0-0	48-8-0
పెసరపప్పు	75-0-0	89-0-0
మినుపపప్పు	72-0-0	75-0-0
లంకపిండి	49-0-0	50-0-0
ఆముదాలు		58-8-0
12 శేర్ల మణుగు		
అల్లం	8-8-0	4-0-0
మెల్లిగడ్డ	5-8-0	8-0-0
పల్కు నూనె		15-8-0
ఆలుగడ్డలు		5-8-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టినవరుకలు పంపవచ్చును, తెప్పించుకోగలరు.

వెండి, బంగారు ధరలు

ముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.
దర్బార్ బజారు, ఫోన్: 4990.
హైదరాబాద్, మే 24

బంగారం	109-8-0
ఆభరణపుపులు	110-0-0
నవరసు	71-8-0
వెండి. 100 తు.	184-0-0
వెండి తు॥ 1తు,	1-14-0

[illegible] యోచనాపాదుపు

[1 వ పేజీ తరువాయి]

వచ్చేవారు నెలకు రు. 30, రు. 500 నుండి 800 వచ్చేవారు రు 15, రు 300 నుండి 500 వచ్చేవారు రు.10.రు. 100 నుండి300 వచ్చేవారు నెలకురు 5,రు.50 నుండి 100 వచ్చేవారు రు. 2, ఆదిగువ జీతాలవారు రు. 1 పొదుపు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వునేసి ఉంది.

టార్గెట్ల ననుసరించి పొదుపు ఉద్యమాన్ని వ్యాప్తి కావించిన వసూళ్ళు చేసేందుకు సబార్డినేట్ అధికారులకు తగిన సూచనలిచ్చేందుకై జూన్ 3న ఆంధ్రప్రదేశ్ శాఖాధికారుల సమావేశం హైదరాబాద్‌లో జరుగుతుంది. పత్రికలు రేడియో తగువిధంగా ప్రచారంచేస్తే తమఉద్యమం నూరుపాళ్ల విజయం పొందుతుందని శ్రీ రామచంద్రన్ అన్నారు. పారిశ్రామిక కార్మికులకు, పిల్లలకు, మహిళలకు, గ్రామస్థులకు ఉద్దేశించబడే కార్యక్రమాల్లో పొదుపు ఉద్యమ ప్రచారం చేయడానికి రేడియో వారంగీకరించారనీ క్లాక్ అభివృద్ధి కేంద్రాలలో బుర్రకథల ద్వారా ప్రచారం చేపట్టబడుతున్నదనీ ఆయన అన్నారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకొని ప్రజలు పొదుపు ఉద్యమానికి విరాళాలిచ్చి తోడ్పడవలసిందిగా ప్రాంతీయాధికారి నేడు విజ్ఞప్తి చేశారు.

(ఎ.ఎస్.ఎస్)

—

“పాల్ రాబ్‌సన్ షష్టిపూర్తికమిటీకి రెండు రకాల సందేశాలు పంపలేదు”

ప్రధాని నెహ్రూ ఖండన

విజయవాడ, మే 24

ఇటీవల బొంబాయిలో జరిగిన ప్రఖ్యాత అమెరికన్ నీగ్రోగాయకుడు పాల్ రాబ్‌సన్ షష్టిపూర్తి ఉత్సవాలకు ప్రధాని నెహ్రూ మొదట ఒక రకమైన సందేశంపంపి, ఆ ఉత్సవాలను అమెరికా హర్షించడంలేదన్న సంగతిని తెలుసుకున్న తరువాతమరొక రకమైన సందేశాన్ని పంపినట్లు ఒక వార్తా సంస్థ ప్రచారం చేసింది.

యుగోస్లావియా కమ్యూనిస్టు మహాసభకు భారత కమ్యూనిస్టు పార్టీవారు రెండు రకాలైన సందేశాలు పంపారన్న ప్రధాని నెహ్రూ ఆరోపణకు ప్రత్యారోపణగానే ఆ వార్తా సంస్థ ఆ వార్తను ప్రచారం చేసినట్లు భావించబడుతున్నది.

ఈ విషయంలో నిజానిజాలను తెలియజేయవలసిందిగా “ప్రజాసేవ” సంపాదకులు శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రధాని పండిట్ నెహ్రూకు లేఖ వ్రాయగా ఆయన ఈ క్రింది జవాబు వ్రాశారు.

“మే 16 న మీరు వ్రాసిన లేఖ చేరింది. పాల్ రాబ్‌సన్ షష్టిపూర్తి ఉత్సవాలకు నేను ఒక సందేశాన్ని తయారుచేసిన మాట వాస్తవమే. తరువాత నా సహచరులలో ఒకరు, పాల్ రాబ్‌సన్‌ను ఒక కళాకారుడుగా మాత్రమే సన్మానిస్తున్న ఉత్సవాలకు పంపే సందేశంలో రాజకీయ విషయాలని భావించబడే అంశాలు వుండకూడదన్న సంగతిని నా దృష్టికి తీసుకువచ్చాడు. అందుకు నేను అంగీకరించి, మొదట తయారుచేసిన చిత్తు ప్రతిలో స్వల్పమైన మార్పులు చేసినాను. కాగా, ఇందులో విదేశాల ఒత్తిడిప్రసక్తే లేదు; నేను రెండు రకాల సందేశాలకు పంపడమనే ప్రశ్నేలేదు”.

“భారత కమ్యూనిస్టు పార్టీవారు యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీకి రెండు సందేశాలు పంపడానికి, దానికి ఎలాంటి సంబంధంలేదు. తమ రెండవ సందేశంలో భారత కమ్యూనిస్టు పార్టీవారు యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ దృక్పథాన్ని ఖండించారు”.

[illegible] (1 వ పేజీ తరువాయి)

వినరదానికి యీ ఘాదాపోద్యమం గొప్పఉద్యమమని శ్రీ కె. వి. రెలిపారు. ప్రజాస్వామ్య యుగంలో పరపీడనకు చావులేదన్న యుగధర్మాన్ని గ్రహించి ఉన్నవారు భూదానంచేయవలసిందిగా, యీ ఉద్యమలక్ష్యాన్ని అవగాహన చేసుకోవలసిందిగా శ్రీ కె.వి. విజ్ఞప్తి కావించారు.

స్థానికగ్రామదానకర్త శ్రీ ఆర్.కె. రామలింగారెడ్డి, సర్వోదయ సమితి కార్యదర్శి శ్రీ సి.వి. చారి తదితరులు కూడా ప్రసంగించారు.

మహాసభ కన్వీనర్ శ్రీ వజ్రాల వెంకటరెడ్డి మంత్రికి స్వాగతమిచ్చారు. సర్వసేవా సమితి సంచాలక్ శ్రీ పర్భాకర్‌జీ దీనికి అధ్యక్షత వహించారు. (ఎ.ఎస్.ఎస్)

అమ్మకమునకు
ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వద్ద బాగా స్థాపింపబడిన మందుల షాపు.
సంప్రదించండి:
ది హైదరాబాద్ కెమికల్ సప్లయిస్
(ప్రయివేట్) లిమిటెడ్
సెంట్రల్ బ్యాంకు ఎదుట.
(A A.) హైదరాబాద్.

కొత్త నమూనాలలో
హెచ్. వి. యం.
రేడియోలు వచ్చినవి.
దర్శించండి:
కాళిదాస్ రేడియోస్
సుల్తాన్ బజార్,
హైదరాబాద్.
(A.A.) ఫోన్: 4594.

[illegible] కేటెట్‌కోర్ క్యాడిర్ శిక్షణ శిబిరాలు

హైదరాబాదు, మే 24

ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ కేంద్రాలలో 1959 మే, జూన్ నెలలో ఆర్టిజన్ కేడెట్‌కోర్ క్యాడిర్, సాంఘిక సేవా శిబిరాలు నిర్వహించాలని జూనియర్ కేడెట్‌కోర్ డైరెక్టరేట్ నిశ్చయించింది.

1. నిడుదవోలు-యస్.యి. యస్. క్లాకు-మే 28 నుండి జూన్ 6 వరకు 2. మాలపల్లి-ఎస్. ఇ ఎస్ క్లాకునగరి-మే29 నుండిజూన్ 6వరకు-3. బోధన-కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతం-జూన్ 11. 4. శివనగరం- కోదుకొండ క్లాకు-జూన్5 నుండి 14 వరకు.5. గన్నవరం-యస్. ఇ. యస్.-జూన్ 5 నుండి 14 వరకు.

నిడుదవోలులో పంట చెరువులోని త్రవ్వి కట్ట వెడల్పుచేయటం జరుగుతుంది. ఇతర కేంద్రాలలో రోడ్ల నిర్మాణం జరుగుతుంది.

జిల్లాసాంఘిక సమితి (హైదరాబాద్) ఆధ్వర్యాన మే 27 మంగళవారంనాడు కీ॥ శే॥ కందుకూరి వీరేశలింగం వర్ధంతి. శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో సా॥ 5 లకు జరుగుతుంది.

కావలెను
మీర్జాపురాబాదు ధర్మవిద్యాలయము కన్యాపాఠశాలలో విద్యార్థినులకువిద్యాబోధనకు గాను తెలుగు ఇంగ్లీషు హిందీ నేర్చిన కనీసం మెట్రిక్యులేటు చెయ్యబడిన స్త్రీ అధ్యాపిక కావలెను. వేతనము రు.70/- అలవెన్సుతోసహా ఇవ్వబడును, కలయువారు ఈ దిగువ అడ్రస్సుకు వుత్తరముమూలముగా గాని ప్రత్యక్షంగా గాని సంప్రతించగలరు,
ఇట్లు
ముద్ద మల్లప్ప
వికారాబాద్.
C. R

భారత ప్రభుత్వపు ఉపకార వేతనములు 1958-59

హరిజనులు, కొండజాతులు మరియు వెనుకబడ్డ ఇతర తరగతులకు

పైన చెప్పబడ్డ తరగతుల విద్యార్థులనుండి భారత ప్రభుత్వము 1958-59 సంవత్సరపు ఉపకారవేతనములకొరకు నిర్ణీత ఫారములమీద దరఖాస్తులు కోరబడుచున్నవి. మెట్రిక్యులేషన్ స్థాయిని దాటి విద్యబయిన పట్టి భారతదేశములోని గుర్తింపబడిన సంస్థలలో ఈ ఉపకారవేతనములు ఇవ్వబడును.

1957-58 సంవత్సరములో ఉపకారవేతనమును పొందిన విద్యార్థులు అదే విద్యాస్థాయిలో నిరాటంకముగా తమ పాఠ్యప్రణాళికను పూర్తి కావించుటకై ఆ విద్యావేతనమును 1958-59 సంవత్సరమునకు రిన్యూచేయించదలచినచో వారు మునుపు విద్యనేర్చిన సంస్థల అధిపతులనుండి వారికు "రిన్యూవల్స్" అను నిర్ణీతఫారములమీద దరఖాస్తులు పంపవలెను.

కొత్త దరఖాస్తుదారులు మరియు 1957-58 సం॥ లో ఉపకారవేతనములు పొంది తమ పాఠ్యప్రణాళికను పూర్తి కావించి, ఉన్నత విద్యాభ్యాసముకొరకు 1958-59 సం॥ లో ఉపకారవేతనములు పొందదలచిన వారున్నూ తమ దరఖాస్తులను, "కొత్త ఉపకారవేతనములు" అను ఫారములమీద పంపవలెను. ఈ ఫారములు కార్యదర్శి, నిమ్నజాతులు, కొండతరగతులు, మరియు ఇతర వెనుకబడ్డజాతుల స్కాలర్‌షిప్పులోర్డు, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్. న్యూఢిల్లీ వారి కార్యాలయము నుండి ఉచితముగా పొందగలరు.

"రిన్యూవల్స్" మరియు "కొత్త ఉపకారవేతనముల" కొరకు దరఖాస్తులు అందచేయు ఆఖరు తేది 31-7-1958.

DA-58/78.

29-5-58 (గురువారం) గొప్ప విడుదల
యస్. పి. పిక్చర్స్‌వారి
* షేరూ *

తారాగణం: అశోక్‌కుమార్, జానీవాకర్, రంగీర్, నళినిజైవంత్, మదన్‌పురి, [illegible]
సంగీతం: దర్శకత్వం:
[illegible] [illegible]
మనోహర్ - సికింద్రాబాద్.
Trupix. శ్రీరాం పిక్చర్స్ రిలీజ్

నేటిరాత్రి నేటిరాత్రి
జూపిటర్స్
* ఉత్తమ ఇల్లాలు * [తెలుగు]

-: తారాగణం :-
* జెమినీగణేశన్.
* కె. సావిత్రి
* ఎమ్. ఎన్. నంబియార్
* జి. వరలక్ష్మి
* ఎమ్. కె. రాధ
* తంగవేలు
* ఎమ్. సరోజ &
* ఇ. వి. సరోజ

★
దర్శకత్వం:
ఎ. ఎస్. ఎ. స్వామి
సంగీతం:
జి. రామనాథన్
★
ఒకే పర్యాయము: మిస్సర్వా- సికింద్రాబాద్. రహత్ మహల్- హైదరాబాద్.
నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥
రాజశ్రీ విడుదల.
Cima)

Edited, Printed Paublished by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd the Golkonda Patrika Press Hydera.bad(A P)